RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం
మన దేశం..మన హక్కు
తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక : 77 శుక్రవారం 19-07-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# నకిలీ ఆధార్ కార్డుపై శ్రీవారి దర్శనం

## కేసు నమోదు

తిరుమల ,నకిలీ ఆధార్ కార్డ్ పై శ్రీవారి సుప్రభాత సేవకు వెళ్ళిన భక్తుడిని విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బెంగళూరుకి చెందిన శ్రీధర్ నకిలీ ఆధార్ కార్డులు ద్వారా లక్కి డిఫ్ విధానంలో సేవా టిక్కేట్లు పోందేందుకు 400 రిజిష్ట్రేషన్లు చేసినట్లు విజిలేన్స్అధికారులు గుర్తించారు. 20 సార్లు లక్కి డిఫ్ విధానంలోశ్రీధర్ సుప్రభాత సేవా టిక్కేట్లు పోందాడు. గురువారం ఉదయం సుప్రభాత సేవకు వెల్తూన్న సమయంలో గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పోలీసులకు అప్పగించారు.


## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194


# పుంగనూరులో ఉద్రిక్తత పరిస్థితి



చిత్తూరు,జూలై18: చిత్తూరు జిల్లా పుంగనూరులో ఉద్రిక్తత పరిస్థితి చోటుచేసుకుంది. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి పుంగనూరుకు వచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికి చేరుకున్నారు. ఇరు వర్గాలు రాళ్ల దాడులు చేసుకున్నారు. టమోటాలు, కోడిగుడ్లతో దాడి చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. ఏడు కార్లు ధ్వంసం చేశారు. పోలీసులు ఇరు వర్గాలను అదుపు చేయుటలో విఫలమయ్యారు. అక్కడ పరిస్థితి ఉద్రిక్తతంగా ఉన్నది. మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి వచ్చారు. వెంటనే టీడీపీ శ్రేణులు అక్కడికి చేరుకుని

### ఎంపి మిధున్ రెడ్డి రాకతో టిడిపి ఆందోళన

మిథున్ రెడ్డి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. మిథున్ రెడ్డి పుంగనూరు వస్తున్నారన్న విషయం తెలుసుకున్న టీడీపీ కూటమి శ్రేణులు రెడ్డప్ప ఇంటికి భారీగా చేరుకున్నారు. మరోవైపు వైసీపీ శ్రేణులు సైతం రెడ్డప్ప ఇంటికి చేరుకోవడంతో ఒక్కసారిగా ఉద్రిక్తవాతవరణం నెలకొంది. మరోవైపు వైసీపీ నాయకులు టీడీపీ శ్రేణులపై రాళ్లు రువ్వడంతో 9 మంది టీడీపీ నాయకులకు గాయాలయ్యారు. వైసీపీ నేతలు రాళ్లతో దాడి చేయడంతో టీడీపీ శ్రేణులు సైతం ఎదురుదాడికి దిగడంతో వైసీపీకి చెందిన ఐదు వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. వైసీపీ నేతల రాళ్ల దాడిలో ఇద్దరు మీడియ ప్రతినిధులకు గాయాలయ్యాయి. మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంట్లో కార్యకర్తలతో సమావేశమయ్యేందుకు మిథున్ రెడ్డి చేరుకున్నారు. ఈక్రమంలో టీడీపీ కూటమి నేతలు రెడ్డప్ప ఇంటికి చేరుకోవడంతో పోలీసులు అడ్డుకున్నారు. రెడ్డప్ప ఇంటి నుంచి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని బయటకు పంపించేందుకు పోలీసులు ప్రయత్నించారు. వైసీపీ శ్రేణుల రాళ్లదాడిలో గాయపడిన పలువురు టిడిపి కార్యకర్తలు, నాయకులకు స్థానిక ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన ఒకరిద్దరిని తిరుపతి సిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు. వైసీపీ నేతలు ఉద్దేశపూర్తకంగా తమను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. దాడిని టీడీపీపై నెట్టే ప్రయత్నం చేయడం ద్వారా శాంతిభద్రతల సమస్యల తలెత్తేలా వైసీపీ కుట్ర చేస్తుందా అనే అనుమాలు కలుగుతున్నాయని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఎలాన్ ప్రకారం భవనం పైనుంచి వైసిపి నాయకులు తమ కార్యకర్తలపై దాడి చేసినట్లు అనుమానం. ముందస్తు సమాచారం లేకుండా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పుంగనూరుకు రావడంతో వివాదం నెలకొన్నట్లు తెలుస్తోంది. మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికి చేరుకోవడంతో ఆయనతో పాటు వైసీపీ శ్రేణులు భారీగా చేరుకున్నారు. మిథున్ రెడ్డి వస్తున్న విషయం తెలియడంతో కొందరు టీడీపీ నాయకులు అక్కడికి చేరుకున్నారు. ఈక్రమంలో వైసీపీ శ్రేణులు రాళ్లు విసరడంతో అసలు గొడవ మొదలైంది. మొదట వైసీపీ నాయకులు టీడీపీ కార్యకర్తలపై రాళ్లు రువ్వడంతో.. విషయం పార్టీ శ్రేణులకు తెలపడంతో భారీగా పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. దీంతో ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

# ఏపీలో పలు విశ్వవిద్యాలయాలకు ఇన్‌ఛార్జి వీసీల నియామకం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లోని పలు విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్లను నియమించారు. ఎస్వీయూ ఇన్‌ఛార్జి వీసీగా చిప్పాడ అప్పారావు, ఎస్కేయుఇన్‌ఛార్జి వీసీగా బి. అనిత, ఏయూ ఇన్‌ఛార్జి వీసీగా గొట్టపు శశిభూషణ్‌రావు, నాగార్జున వర్సిటీ వీసీగా కంచర్ల గంగాధర్, జేఎన్‌టీయూ అనంతపురం ఇన్‌ఛార్జి వీసీగా సుదర్శనరావు, పద్మావతి మహిళా వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా వి.ఉమ ను నియమించారు.జేఎన్‌టీయూ విజయనగరం ఇన్‌ఛార్జి వీసీగా రాజ్యలక్ష్మి, జేఎన్‌టీయూ కాకినాడ ఇన్‌ఛార్జి వీసీగా మురళీకృష్ణ, నన్నయ వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా వై. శ్రీనివాసరావు, విక్రమ సింహపురి వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా సారంగం విజయభాస్కర్‌రావును ప్రభుత్వం నియమించింది.కృష్ణా వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా ఆర్ శ్రీనివాస్‌రావు, రాయలసీమ వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా ఎన్‌టీకే నాయక్, ద్రవిడ వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా ఎం. దొరస్వామిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్కిటెక్చర్ ఫైన్‌ఆర్ట్స్ వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా విశ్వనాథకుమార్, ఒంగోలులోని ఆంధ్రకేసరి వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా డీవీఆర్ మూర్తి, అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా పఠాన్ షేక్ ఖాన్‌ను నియమించారు.

# ఈ నెల 23 నుంచి శాసనసభ సమావేశాలు..

## 25 లేదా 26న బడ్జెట్..!

హైదరాబాద్ : శాసనసభ, మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 23న ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది కాంగ్రెస్ ప్రభుత్వం.పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్‌ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు అధికారులు.




# ఏపీలో జరుగుతున్న హింసపై కేంద్రం విచారణ జరపాలి : వైఎస్ జగన్



అమరావతి : ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో ప్రత్యేక విచారణ జరిపించాలని మాజీ సీఎం వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. ఏపీలో దిగజారిన శాంతిభద్రతల పరిస్థితులపై దృష్టిపెట్టాలని ప్రధాని మోదీ హోంమంత్రి అమిత్‌షాలకు ట్వీట్ ద్వారా జగన్ కోరారు. వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్ హత్యను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎక్కడా కనిపించడంలేదని ఆరోపించారు.వైసీపీని అణగదొక్కడమే లక్ష్యంగా అధికార పార్టీ శ్రేణులు దారుణాలకు పాల్పడుతున్నారని, రాజకీయ కక్షతో దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. వినుకొండలో బుధవారం రాత్రి జరిగిన హత్య రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ఠ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని , ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటినీ నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. . దీంతో నేరగాళ్లు, హంతకులు చెలరేగిపోతున్నారని విమర్శించారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం..

### ఏపీకి భారీ వర్షసూచన



అమరావతి : మధ్య బంగాళాఖాతము, దానిని ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాత ప్రాంతంలో ఈరోజు అల్పపీడన ప్రాంతం ఏర్పడింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం మధ్య-ట్రోపోఆవరణము వరకు విస్తరించి ఎత్తుకు వెళ్ళే కొలది నైరుతి వైపు వంగి ఉంటుంది .ఇది మరింత గుర్తించబడిన అల్పపీడనముగా బలపడి రాబోయే 2 రోజుల్లో వాయువ్య దిశగా ఒడిశా తీరం వైపు కదులుతుంది. బుధవారం నాటి ఋతుపవన ద్రోణి సగటు సముద్ర మట్టం వద్ద ఇప్పుడు జైసల్మేర్, కోట, గుండా వెళుతుంది. గుణ, మండల, పెంద్ర రోడ్డు, గోపాల్‌పూర్ ఆగ్నేయ దిశగా మధ్య బంగాళాఖాతము, దానిని ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాత ప్రాంతంలో ఉన్న అల్పపీడన ప్రాంతం వరకు? సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు వరకు విస్తరించి ఉంది. బుధవారం నాటి షీర్ జోన్/ గాలుల కోత సుమారుగా 20ళీఔ సగటున సముద్ర మట్టానికి 3.1 & 5.8 కి.మీ మధ్య ఎత్తుతో దక్షిణం వైపు వంగి ఉంటుంది. ఈ క్రమంలో రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయెా ఇప్పుడు తెలుసుకుందాం..తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉన్నది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది .బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటరుల వేగముతో వీచే అవకాకాశముంది. తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది .బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటరుల వేగముతో వీచే అవకాకాశముంది.తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటరుల వేగముతో వీచే అవకాకాశముంది. తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.

# నీట్-యూజీపై ఎన్‌టీఏకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..!

న్యూఢిల్లీ: నీట్-యూజీ 2024 ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఔ౦)కు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు సాధించిన మార్కులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. అయితే, విద్యార్థుల గుర్తింపును గోప్యంగా ఉంచాలని సూచించింది. విద్యార్థుల గుర్తింపును గోప్యంగా ఉంచాలని.. పరీక్షా కేంద్రం, నగరాల వారీగా ఫలితాలను వెల్లడించాలని చెప్పింది. కేసు విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్షలపై దాఖలైన పిటిషన్లపై సీజేఐ చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని స్పష్టం చేసింది. పిటిషనర్లకు వచ్చిన కనీస మార్కులపై సమాచారం ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది.సొలిసిటర్ జనరల్ వెల్లడించిన వివరాల ప్రకారం.. 131 మంది విద్యార్థులు మాత్రమే రీటెస్ట్ కోరుతున్నారని.. సామాజిక పరిణామాల దృష్ట్యా నీట్ పరీక్షకు సంబంధించిన పిటిషన్ల విచారణకు తాము ప్రాధాన్యం ఇస్తామని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో కోర్టు నుంచి చివరకు ఎలాంటి తీర్పు వస్తుందోనని లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. పిటిషనర్లు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నుంచి మరింత సమాచారాన్ని అడిగారు. మెడికల్ సీట్లు ఎన్ని ఉన్నాయి? పిటిషన్లు వేసిన విద్యార్థులు పొందిన కనీస మార్కులు ఎన్ని? అసలు ఎంతమంది విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు? అంటూ సీజేఐ ప్రశ్నించారు. పరీక్ష రాసిన 23లక్షల మందిలో లక్ష మంది మాత్రమే వైద్య కళాశాలల్లో ప్రవేశం పొందుతారని.. విస్తృతస్థాయిలో పేపర్ లీక్ జరిగిందని తేలితే రీ టెస్ట్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

# వినుకొండ ఘటనపై వైకాపా దొంగ ఏడ్పులు

### హతుడు..హంతకుడు.. ఇద్దరూ వైకాపా వారే
### వ్యక్తిగత కక్షలే హత్యకు కారణం
### వైసిపి విమర్శలపై టిడిపి ఎదురుదాడి

అమరావతి,జూలై18: బుధవారం రాత్రి పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని ముండ్లమూరు బస్టాండ్ వద్ద నడిరోడ్డుపై, అందరూ చూస్తుండగా కత్తులతో షేక్ రషీద్ అనే యువకుడి దారుణ హత్య ఘటనపై విపక్ష వైసీపీ చేస్తున్న నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీ స్పందించింది. పొద్దున్నే 3 గంటలకు ఫోన్ చేసి బాబాయ్‌ని చంపేసి.. చంద్రబాబు చంపాడని పేపర్‌లో వేసిన నీచచరిత్ర వీళ్లదని టీడీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏది జరిగినా ముందు టీడీపీ మీద తోసేయటమే పనిగా పెట్టుకున్నారని మండిపడింది. తప్పు ఎవ్వడు చేసినా తప్పే... తప్పు చేసిన వాడిని కూడా కఠినంగా శిక్షించాలి. 5 ఏళ్లు విచ్చలవిడిగా రెచ్చిపోయిన ఈ వైసీపీ సైకోలకి పట్టిన మదం దించి, గంజాయిని అరికట్టటం, వైసీపీ సైకోలు చేసే ఈ దారుణాలు ఆపటడమే మా ప్రభుత్వ లక్ష్యం' అని టీడీపీ తేల్చి చెప్పింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించింది. హతుడు షేక్ రషీద్, చంపిన వ్యక్తి షేక్ జిలానీ ఇద్దరూ వైసీపీ వారేనని, వీరిద్దరూ వినుకొండలో రౌడీగా చెలామణి అవుతున్న వైసీపీ నేత పీఎస్ ఖాన్‌కు ప్రధాన అనుచరులు అనే విషయాన్ని పేర్కొంది. జగన్ రెడ్డికి ఈ పీఎస్ ఖాన్ ప్రధాన అనుచరుడు అని మండిపడింది. ఈ మేరకు ఓ దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని తెలుగు దేశం పార్టీ 'ఎక్స్' వేదికగా షేర్ చేసింది. కాగా షేక్ రషీద్ హత్యను తెలుగుదేశం పార్టీ మీదకు నెట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం మొదలుపెట్టింది. గురువారం ఉదయం ఎక్స్ వేదికగా ఆంధ్రప్రదేశ్‌ను రక్షించాలంటూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మని ట్యాగ్ చేసి వైసీపీ పోస్ట్ పెట్టింది. తాము కూడా భారతదేశంలో భాగమేనంటూ పేర్కొంది. కాగా వారిద్దరూ మిత్రులే... మరో పేరుమోసిన రౌడీకి ప్రధాన అనుచరులే. రాజకీయ పార్టీ వైసీపీతో అంటకాగిన వారే. ఎన్నికల ముందు ఇద్దరి మధ్య తీవ్ర అభిప్రాయభేదాలు పొడసూపాయి.

# వినుకొండ హత్యలో రాజకీయం లేదు

### ఇద్దరి మధ్య వ్యక్తిగత కక్షలతోనే హత్య
### పల్నాడు జిల్లా ఎస్పీ కే.శ్రీనివాసరావు

పల్నాడు,జూలై18( : బుధవారం రాత్రి పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని ముండ్లమూరు బస్టాండ్ వద్ద నడిరోడ్డుపై, అందరూ చూస్తుండగా కత్తులతో షేక్ రషీద్ అనే యువకుడి దారుణ హత్యకు గురయ్యాడు. ప్రత్యర్థి అతడిని కత్తితో నరికి చంపాడు. ఈ ఘటనపై పల్నాడు జిల్లా ఎస్పీ కే.శ్రీనివాసరావు స్పందించారు. వినుకొండలో వ్యక్తిగత కక్షలతోనే హత్య జరిగిందని అన్నారు. ఇద్దరి మధ్య వ్యక్తిగత కారణాలు వల్ల మాత్రమే ఈ హత్య జరిగిందని, ఈ హత్య కు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు. హత్య చేసిన జిలానీ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. హత్య నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వినుకొండ పట్టణంలో 144 సెక్షన్ విధించామని వివరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని వార్నింగ్ ఇచ్చారు. కాగా ముండ్లమూరు బస్టాండ్ వద్ద నడిరోడ్డుపై అందరూ చూస్తుండగా షేక్ రషీద్ అనే యువకుడు ముండ్లమూరు బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి బయటకు వస్తుండగా... అదే సమయంలో హతుని మాజీ మిత్రుడు, పట్టణానికి చెందిన షేక్ జిలానీ కత్తితో రషీద్‌పై విచక్షణా రహితంగా దాడి చేశాడు. చేతలు, తల, మెడపై కత్తితో కొట్టాడు. రషీద్ చెయ్యి తెగి రోడ్డుపై పడిపోయింది. ఈ ఘటనను హత్యారాజకీయం చేయాలని భావించిన విపక్ష వైసీపీ.. ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేసింది. రాష్ట్రంలో పరిస్థితులు దిగజారాయంటూ ప్రచారానికి దిగింది.

# సంపాదకీయం

శుక్రవారం 19-07-2024

## ఆగని పాకిస్తాన్ దాడులు...

జమ్మూ కాశ్మీర్‌లో గత 38 రోజుల్లో 9 దాడులు జరిగాయి. ఇందులో 12 మంది సైనికులు, 10 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి పరిస్థితుల మధ్య కశ్మీర్‌లో పెరుగుతున్న ఉగ్రవాదానికి చెక్ ఎప్పుడు పడుతుందా అని అంతా వేచి చూస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌లో పెరుగుతున్న ఉగ్రవాదులు ఉనికిపై భారత్ ఆర్మీ, కశ్మీర్ పోలీసులతో కలిసి సంయుక్త ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి. జమ్మూ, దోడా, కథువా, జమ్మూ కాశ్మీర్‌లోని రియాసి జిల్లాల్లో అనుమానాస్పద కదలికలు ఉన్నట్లు సమాచారం అందడంతో మరిన్ని భద్రతా బలగాలను మోహరించారు. జమ్మూలో, అఖ్నూర్ సెక్టార్‌లోని దిగువ ఘరోటా, థాథి, పరిసర ప్రాంతాల్లో పోలీసులు, అఖీఖఈ సిబ్బంది సంయుక్తంగా ఆపరేషన్ చేస్తున్నారు. అలాగే, కథువాలో, లోహై మల్హార్‌లోని బద్నోటా గ్రామంతో సహా మాచెడి-కిండ్లీ-మల్హార్ పర్వత ప్రాంతాల్లో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు. అయితే, భద్రతా బలగాలు ఎంతగా కష్టపడుతున్నా.. ఉగ్రవాదులు తమ ప్లాన్లు మారుస్తూ.. కొత్త మార్గాల్లో కశ్మీర్‌లోకి చొరబడటం మరింత కలవరాన్ని సృష్టిస్తోందిజమ్మూ కాశ్మీర్‌లోని పీర్ పంజాల్‌కు దక్షిణ ప్రాంతం ఉగ్రవాదానికి కొత్త చిరునామాగా మారిందని భద్రతా అధికారులు చెబుతున్నారు. గత రెండేళ్లలో పీర్ పంజాల్‌కు ఉత్తరం నుంచి దక్షిణాన ఉన్న పీర్ పంజాల్‌కు టెర్రర్ కార్యకలాపాలు మారడంపై ఆర్మీ ఆందోళన చెందుతోంది. ఇటీవలి ఉగ్రదాడుల గురించి విశ్లేషించడానికి ఇటీవల యూనిఫైడ్ కమాండ్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అలాగే, ఆగస్టు 19తో ముగిసే అమర్‌నాథ్ యాత్రలో యాత్రికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. నిజానికి, ఈ ప్రాంతంలో శాంతి నెలకొందనే అభిప్రాయంతో ఇక్కడ భద్రతా బలగాలను తగ్గించారు. దీనితో ఇక్కడ ఉగ్రవాదుల కదలికలు ఎక్కువైనట్లు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో జమ్మూ ప్రాంతంలో భద్రతా, గూఢచార సంస్థలతో సంయుక్త ఆడిట్ కూడా నిర్వహించారు. ఎక్కడెక్కడ బలగాలు తక్కువగా ఉన్నాయో గుర్తించారు. ఆయా గ్యాపుల్లో బలగాలను మోహరించారు. అయితే, జమ్మూ ప్రాంతంలో మతపరమైన విధ్వంసాలను ఉపయోగించుకునేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని.. అందుకే ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా తెలిపాయి.ఇక, కశ్మీర్‌లో శాంతి నెలకొనడం పాకిస్థాన్‌కు ఇష్టం లేదనీ.. అందుకే, జమ్మూ కశ్మీర్‌లోకి ఉగ్రవాదులను నెడుతున్నారని భారత్ ఆర్మీ చెబుతోంది. ముఖ్యంగా జమ్మూ ప్రాంతంలో మతపరమైన విధ్వంసాలను ప్రేరేపించేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని, అందుకే ఉగ్రవాదులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని అంటున్నారు. ఈ ప్రాంతంలో పూర్తిగా సాధారణ పరిస్థితులు నెలకొన్నాయనే వాస్తవాన్ని పాకిస్తాన్ కూల్చివేయాలని కోరుకుంటోందని కశ్మీర్‌లో స్థానిక ఉగ్రవాద రిక్రూట్‌మెంట్‌లు తగ్గడం వల్ల, పాకిస్తాన్ సరిహద్దుల నుండి ఉగ్రవాదులను పంపుతోందని, జమ్మూ కాశ్మీర్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆర్ఆర్ స్వైన్ చెబుతున్నారు. అయితే, అనుకున్నంత ఎక్కువగా ఈ ప్రాంతంలో టెర్రరిస్టులు లేరనీ తక్కువ సంఖ్యలోనే ఉన్నారని అన్నారు.ఇక, పోలీస్ డీజీ చెప్పిన మాటలను జమ్మూ కశ్మీర్‌లోని రాజకీయ పార్టీలు కొట్టిపారేస్తున్నాయి. ఇటీవల జరుగుతున్న దాడుల్ని ఖండించిన పీడీపీ పార్టీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ.. కశ్మీర్‌ని యూటీగా మార్చి, కేంద్ర పాలనలోకి వెళ్లిన తర్వాత ఉగ్రదాడులు పెరిగాయని వెల్లడించారు. దాదాపు 50 మంది సైనికులు ప్రాణాలు కోల్పోతే.. ఎవ్వరికీ జవాబుదారీతనం లేదని విమర్శించారు. ఈ మేరకు డీజీ స్వేన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. డీజీగా ఉండి కశ్మీర్‌లో రాజకీయాలను చక్కదిద్దడంలో బిజీగా ఉన్నారనీప్రజలను, జర్నలిస్టులను, రాజకీయ నాయకులను ఎలా వేధించాలా అని ఆయన ఆలోచిస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీవ్రవాదంతో యుద్ధం చేయకుండా.. సొంతవారైన కశ్మీర్ ప్రజలతో యుద్ధం చేస్తుందని విమర్శించారు. ఎంతో మంది జవాన్లు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్నారనీ వారి బాధ్యత పోలీసులదా, రాజకీయ నేతలదా అని ప్రశ్నించారు. సరిహద్దులో ఉన్న భద్రతా బలగాలు తీవ్రవాదులు రాకుండా చూడాలనీ.. దానికి, కశ్మీరీ ప్రజలు, రాజకీయ నాయకులు బాధ్యులు కారని వెల్లడించారు. దీనికి పూర్తి బాధ్యత కేంద్రం వహించాలని డిమాండ్ చేశారు. అయితే, కశ్మీర్‌లో పరిస్థితులు ఎప్పుడూ సంక్లిష్టంగానే ఉంటాయన్నది నిజం. అందుకే, భద్రతా బలగాలు ఎంత ప్రయత్నించినప్పటికీ కశ్మీర్ నుండి ఉగ్రవాదాన్ని పూర్తిగా రూపుమాపలేకపోతున్నారు. దీనికి తోడు, స్థానిక గైడ్‌ల సహకారంతోనే విదేశీ ఉగ్రవాదులు కశ్మీర్‌లో పాగా వేస్తున్నారని ఇటీవల కూంబింగ్ ఆపరేషన్లలో భద్రతా బలగాలు కూడా గుర్తించాయి.ఇలాంటి పరిస్థితుల మధ్య కొన్ని ప్రాంతాలకు వెళ్లడానికి కూడా సైనికులు, పోలీసులు వెనకాడే పరిస్థితి ఉంది. కొన్ని మారుమూల గ్రామాలకు వెళ్లాలంటే ఆర్మీ ఆపరేషన్లు నిర్వహించే సమయంలోనే సాధ్యం అవుతుంది. లేకపోతే, ఆయా గ్రామాలకు వెళ్లే పోలీసులు ప్రాణాలతో బయటపడలేని పరిస్థితులు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కడైన అనుమానితులు ఉన్నా వారిపైన నిఘా ఉంచే పరిస్థితులు లేవు. ముఖ్యంగా, ఉత్తర కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు మిలిటెంట్లకు రక్షణ దుర్గాలుగా ఉన్నాయనే అనుమానాలు గతంలో బలంగా ఉండేవి. అయితే, అక్కడ భారీగా బలగాలను మోహరించడంతో ఇప్పుడు ఉగ్రవాదులు దక్షిణం వైపు దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. ఇక, దీన్ని ఎదుర్కోడానికి భద్రతా బలగాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయినిజానికి, కాశ్మీర్ దశాబ్దాలుగా మిలిటెన్సీ సమస్యని ఎదుర్కుంటూనే ఉంది. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదుల చొరబాట్లతో పాటు, సరిహద్దు ఉగ్రవాదం భద్రతా సవాళ్లకు కారణం అవుతోంది. అయితే, కాశ్మీర్‌లో మోహరించిన సైన్యం.. స్థానిక ప్రజలను తీవ్రవాద దాడుల నుండి రక్షించడానికి ఉద్దేశించిందే అయినప్పటికీ.. కొన్ని సందర్భాల్లో భారత్ ఆర్మీ నుండి అమాయక ప్రజలు దాడుల్ని ఎదుర్కుంటున్నాయనే ఆరోపణలు కూడా లేకపోలేదు. గతంలో అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా నివేదికలు దీనికి సంబంధించిన వివరాలను కూడా ప్రచురించింది. దశాబ్దాలుగా ఇక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి.ఓ నివేదిక ప్రకారం, సాయుధ దళాల దాడుల కారణంగా.. 2022లో 19 మంది పౌరులు చనిపోతే అందులో 9 మంది హిందూ మైనారిటీలు ఉన్నట్లుగా గుర్తించారు. అలాగే, 2019 ఆగస్ట్ నుండి 2021 నవంబర్ మధ్య 87 మంది పౌరులు చనిపోయినట్లు నివేదిక వెల్లడించింది. ఇక, కౌంటర్ టెర్రరిజం పేరుతో జమ్మూ కశ్మీర్‌లో పౌరులను టార్గెట్ చేస్తున్నట్లు నివేదికలు కొన్ని చెబుతున్నాయి. ఈ పరిస్థితుల మధ్య కశ్మీర్‌లో భద్రతా బలగాలపై స్థానికులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వైట్ పేపర్ల రాజకీయం..

విజయవాడ, జూలై 18, 'ఏపీలో ఇసుక, రాళ్లు, గనులు సహా సర్వం దోచేశారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారంటూ' చంద్రబాబు ప్రభుత్వం శ్వేత పత్రం పరంపర కొనసాగుతోంది. గత ప్రభుత్వ విధానాలు, లెక్కల్లో పెద్ద తిక మక ఉందంటూ శ్వేతపత్రాలు రిలీజ్ చేస్తోంది. ఈ వైట్ పేపర్ల చుట్టూ ఇప్పుడు ఏపీలో పొలిటికల్ ఫైట్స్ నడుస్తున్నాయి. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్నామని టీడీపీ అంటోంది. కానీ అవి శ్వేతపత్రాలు కాదు జెలసీ పత్రాలని వైసీపీ అంటోంది. మొత్తంగా ఏపీలో వైసీపీ, టీటీడీ నేతల మధ్య శ్వేత యుద్ధమే నడుస్తోంది.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి.. గత ప్రభుత్వ విధానాలను వేలెత్తి చూపుతోంది. గడిచిన ఐదేళ్లలో ఏపీలో జరిగింది ఇదే.. ప్రస్తుతం ఇదీ ఏపీ పరిస్థితి అంటూ వైట్ పేపర్స్ రిలీజ్ చేస్తోంది. ఒక్కో అంశం మీద వైట్ పేపర్స్ రిలీజ్ చేస్తోంది చంద్రబాబు ప్రభుత్వం. ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుపై మొదట వైట్ పేపర్ రిలీజ్ చేసిన బాబు.. ప్రాజెక్టు వాస్తవ పరిస్థితిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే బాబు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించే అమరావతిపై కూడా శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. అమరావతి గత ఐదేళ్లుగా ఎలా నిర్లక్ష్యానికి గురైందో వివరిస్తూనే అమరావతి పునరవైభవానికి కేంద్ర సహకారం గురించి తెలియచేశారు. వీటితో పాటు విద్యుత్, సహజవనరుల దోపిడీ పైనా శ్వేతపత్రాన్ని విడుదల చేశారు.ఏపీ ప్రజలకు వాస్తవాలు తెలియచేసే ఉద్దేశంతోనే తాను రంగాల వారీగా శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నా అంటున్నారు సీఎం చంద్రబాబు. రాష్ట్ర స్థితిగతులను పరిశీలించే కొద్దీ ప్రతి రంగంలోనూ ఎన్నెన్నో అవకతవకలు బయటపడుతున్నాయని, ఏ శాఖను చూసినా ఘోరమైన పరిస్థితులే ఉన్నాయని సీఎం వివరించారు. అధికారంలో ఉన్నాం కదా అన్ని ఎన్నో తప్పులు, తప్పుడు నిర్ణయాలు జరిగాయి. భూములు, ఇసుక, అడవులు, క్వారీలు.. ఇలా దేన్నీ వదిలిపెట్టకుండా వైసీపీ ప్రభుత్వం దోపిడీ చేసిందన్నారు. గతంలో ఎప్పుడూ లేనంత దోపిడీకి వైసీపీ పాల్పడిందనేది చంద్రబాబు వైట్ పేపర్ల సారాంశం.అధికారాన్ని అడ్డంపెట్టుకుని అహంకారంగా వ్యవహరించారని, చివరకు సహజ వనరులను సైతం వదలకుండా దోచేసుకున్నారంటూ చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ శ్వేతపత్రాలు రిలీజ్ చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇప్పటిదాకా నాలుగు శ్వేతపత్రాలను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. ఇంకా మరికొన్ని అంశాలపైనా వైట్ పేపర్స్ రిలీజ్ చేస్తామని, వాటిపై అసెంబ్లీలో కూడా చర్చబెడతామంటున్నారు. ఈ శ్వేతపత్రాలే కాదు. టీడీపీ చేస్తున్న ఆరోపణలు కూడా పూర్తిగా అవాస్తవమే అంటోంది వైసీపీ. ఎన్నికల్లో ప్రజలకు అలవిగాని హామీలిచ్చి.. వాటిని అమలుచేయలేక శ్వేతపత్రాల పేరుతో ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. పథకాలు ఎలా అమలు చేయాలి.. రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే దాన్ని పక్కనబెట్టి తమపై బురదజల్లడమే ఎన్డీఏ సర్కార్ పనిగా పెట్టుకుందనేది వైసీపీ శిబిరం నుంచి వినిపిస్తున్న వాదన.బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్నాం.. ప్రజలకు వాస్తవాలు తెలియజెప్పాలి. ఆ తర్వాత అవసరమైన చర్యలు చేపట్టే ఆలోచనలో ఉంది చంద్రబాబు సర్కార్. అయితే శ్వేతపత్రాల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తోంది వైసీపీ. ఇన్ని ఆరోపణలు చేస్తున్న టీడీపీ.. ఏ ఒక్క అధికారి గానీ లేదంటే మంత్రి గానీ తప్పుచేసినట్టు తేల్చారా అని వైసీపీ ప్రశ్నిస్తోంది. దానికి టీడీపీ సైతం ధీటుగానే బదులిస్తోంది. ఇక బడ్జెట్ ప్రవేశ పెట్టే విషయంలోనూ పెద్ద రచ్చే నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టకుండా ఓటాన్ బడ్జెట్‌నే తీసుకొచ్చే ఆలోచనలో కూటమి సర్కార్ ఉంది. దీన్ని కూడా వైసీపీ తప్పుబడుతోంది. సూపర్ సిక్స్ పథకాల అమలులో చిత్తశుద్ధి ఉంటే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతారు. అలా చేయడం లేదంటే ఏమిటి దానికి అర్థం అని ప్రశ్నిస్తోంది.దోపిడీ జరిగింది. అవినీతికి పాల్పడ్డారని ఆరోపించడమే కానీ.. ఎవరు తిన్నారు, ప్రభుత్వ ఆదాయానికి ఎవరు గండికొట్టారో చంద్రబాబు చెప్పగలరా అని వైసీపీ డిమాండ్ చేస్తోంది. పేదల కోసం పనిచేసిన తమకు అవినీతి మరక అంటించే ప్రయత్నం జరుగుతోందని వైసీపీ ఆరోపిస్తోంది. అధికారంలోకి వచ్చి 50 రోజులు కూడా కాలేదు. అప్పుడే తొందరపడితే ఎలా అంటోంది టీడీపీ. త్వరలోనే అన్నీ బయటకి వస్తాయ్.. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదంటోంది. మొత్తంగా శ్వేతపత్రాల పేరుతో వైసీపీని ఇరుకున పెట్టే ప్రయత్నం టీడీపీ చేస్తుంటే.. వైసీపీ నేతలు దీనిని తప్పుబడుతున్నారు. ఈ రెండు పక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

# నెల రోజుల్లోనే 9 వేల కోట్లు

విజయవాడ, జూలై 18,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ముందున్న ఆర్థిక సవాళ్లు సర్కారును కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందు ఉన్నఇప్పుడు తీవ్రమైన ఆర్థిక సవాళ్లు ఉన్నాయి. ఓ వైపు సంక్షేమ పథకాలను కొనసాగించడం మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడం కత్తిమీద సాముగా మారింది. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్ల చెల్లింపు భారాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వం ఏ పనిచేయాలన్నా డబ్బుతో ముడిపడి ఉండటం ప్రభుత్వాన్ని ఊపిరిసలపనివ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వ సాయంతో పాటు ఆర్థిక వెసులుబాటు అందకపోతే పాలన ముందుకు నడవలేని పరిస్థితులు ఏపీలో నెలకొన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన వెనుక ఉద్దేశం కూడా ఇదేనని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రం ముందు ఉన్న ఆర్థిక సవాళ్లను కేంద్రానికి మొరపెట్టారు.ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల వ్యవధిలోనే ఆర్‌బిఐ వేలంలో రూ.9కోట్లను సమీకరించారు. జూన్ 12న రూ.2వేల కోట్లు, జూన్ 28న రూ.5వేల కోట్లు, జూలై 12న రూ.2వేల కోట్లను సమీకరించింది.ఆంధ్రప్రదేశ్‌లో 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఏటా ప్రత్యక్ష నగదు బదిలీ పథకాల రూపంలో రూ.52వేల కోట్ల రుపాయల్ని ప్రజలకు నేరుగా పంచిపెట్టారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే మరో రూ.20-30వేల కోట్ల రుపాయలు అదనంగా వెచ్చించాల్సిన పరిస్థితులు ఉన్నాయిఏపీలో సంక్షేమ పథకాల్లో భాగంగా తప్పనిసరిగా అందించే ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలతో ఏటా లబ్దిదారులకు బదిలీ చేస్తున్న సొమ్ము ఏటా రూ.52వేల కోట్ల రుపాయలుగా ఉండేది.

### ఓటర్లకు మించి లబ్దిదారులు

ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాల రూపంలో లబ్దిదారులకు కొన్ని పథకాల్లో ప్రత్యక్ష నగదు బదిలీ అమలు చేస్తున్నారు. వీటిలో కొన్ని తప్పనిసరిగా అమలు చేయాల్సిన పథకాలు ఉన్నాయి.2019 నుంచి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న కొన్ని పథకాలను మరింత మెరుగ్గా తాము అమలు చేస్తామని చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికార ప్రతిపక్షాలు పోటాపోటీగా తమను గెలిపిస్తే జనాలకు ఏమి చేస్తామో వివరిస్తూ వరాలు కురిపించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి కనీవిని ఎరుగని మెజార్టీని ప్రజలు కట్టబెట్టారు. ఎన్నికల హామీల్లో భాగంగా పెంచిన పెన్షన్లను ఇప్పటికే పంపిణీ ప్రారంభించారు. ఈ పథకంలో ప్రతి నెల రూ.3500కోట్ల

రుపాయలను పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం ఖర్చు చేయనుంది.వైసీపీ ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేయాల్సిన పథకాలకే రూ.52వేల కోట్లను ఏటా చేయాల్సి వస్తే, చంద్రబాబు ఇచ్చిన హామీలు కలిపితే ఆ భారం మరింత పెరుగనుంది. టీడీపీ సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం ఏటా రూ.73,440కోట్ల రుపాయలు అవసరమని ఏపీ ఆర్థిక శాఖ ఎన్నికలకు ముందు అంచనా వేసినట్టు సిద్ధం సభల్లో జగన్ చెప్పారు. బీసీలకు 50ఏళ్లకే పెన్షన్ పథకాన్ని కూడా కలుపుకుంటే మరో రూ.13,872 కోట్ల రుపాయలు అవసరం అవుతాయని జగన్ అప్పట్లో ఆరోపించారు. చంద్రబాబు ప్రకటించిన ఏడు పథకాలకు 87,312 కోట్ల రుపాయలు అవసరం అవుతాయని, ఇప్పటికే అమలు చేస్తున్న డిబిటి పథకాలతో కలిపితే అది రూ.1.40లక్షల కోట్లకు చేరుతుందనేది జగన్ మాట.

# ఎర్ర మట్టి దిబ్బలపై సీఎంవో ఆరా...

విశాఖపట్టణం, జూలై 18, విశాఖలో భౌగోళిక వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన ఎర్ర మట్టి దిబ్బల్లో యథేచ్ఛగా తవ్వకాలు జరిగాయి. భీమిలి ఎర్ర మట్టి దిబ్బలను భారీ యంత్రాలతో తవ్వేస్తూ లారీల్లో తరలిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎర్రమట్టి దిబ్బల విధ్వంసంపై ఏపీ సీఎంవో స్పందించింది. తవ్వకాలు నిలిపి వేయాలని జిల్లా అధికారులను ఆదేశించింది. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పర్యావరణానికి హాని కలిగించే చర్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ తవ్వకాలపై పూర్తి వివరాలతో నివేదిక అందించాలని విశాఖ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది.ఎర్రమట్టి దిబ్బలు ముప్పులో ఉన్నాయని పర్యావరణ వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా అధికారుల అండదండలతో కొందరు యథేచ్ఛగా తవ్వకాలు కొనసాగిస్తు?న్నారని ఆరోపణలు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఎర్రమట్టి దిబ్బల్లో తవ్వకాలు జరగగా...వివాదాస్పదం అయ్యింది. తాజాగా మరోసారి ఈ విషయం తెరపైకి వచ్చింది. విశాఖ భీమిలి ఎర్రమట్టి దిబ్బల అక్రమ తవ్వకాలపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించింది. తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని విశాఖ జేసీ మయూర అశోక్ తన బృందంతో పరిశీలించారు. ఏ మేరకు తవ్వకాలు జరిపారో అంచనా వేసి నివేదిక సిద్ధం చేస్తున్నారు. తవ్వకాలపై నివేదిక అందించాలని సీఎంవో ఆదేశించింది.విశాఖ జిల్లా భీమిలి కో ఆపరేటివ్ సొసైటీకి చెందిన భూములు ఎర్రమట్టి దిబ్బల్లో ఉన్నాయి. ఇక్కడ లేఅవుట్ వేసేందుకు 2016లో వీఎంఆర్డీఏకి దరఖాస్తు చేసుకోగా అనేక షరతులు విధించింది. భూవినియోగ మార్పిడి ఫీజు చెల్లించాలని, జిల్లా కలెక్టర్, ఏపీ కోస్టల్ మేనేజ్మెంట్ జోన్, కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ, నేషనల్ మాన్యుమెంట్ అథారిటీ, రక్షణ శాఖ నుంచి అనుమతులు పొందాలని తెలిపింది. భీమిలి కో ఆపరేటివ్ సొసైటీకి చెందిన చెబుతున్న భూమిలో భౌగోలికి వారసత్వ సంపదగా గుర్తించిన ఎర్రమట్టి దిబ్బలు 94.65 ఎకరాల్లో ఉందని, అది మినహాయించి 279.31 ఎకరాలు మాత్రమే సొసైటీకి చెందుతుందని గతంలో వీఎంఆర్డీఏ స్పష్టం చేసింది.సొసైటీ వాళ్లు లేఅవుట్ వేస్తే 75 ఎకరాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఒక్కొక్కరికి 75 గజాలకు మించకుండా ప్లాట్లు కేటాయించాలని అధికారులు ఆదేశించారు. అలాగే ఎర్రమట్టి దిబ్బలు పక్కనే ఉన్నందున బఫర్‌జోన్ ఏర్పాటు చేయాలని సూచించారు. భూవినియోగ మార్పిడి కింద

### నివేదికకు ఆదేశం

సొసైటీ వీఎంఆర్డీఏకు సుమారు రూ. 3 కోట్లు వరకు ఫీజు చెల్లించింది. మిగిలిన అనుమతులు లేకపోవడంతో అప్పట్లో సొసైటీ దరఖాస్తును వెనక్కి పంపారు. తాజాగా సొసైటీ మళ్లీ లేఅవుట్ వేసేందుకు పనులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇది జీవీఎంసీ పరిధిలో ఉండడంతో.. అక్కడ డబ్బులు కట్టి అనుమతి కోరినట్లు తెలుస్తోంది. అక్కడ కూడా లేఅవుట్ దరఖాస్తు సమర్పించలేదని, భూమి చదును చేయడానికి మాత్రమే రూ.5 కోట్ల వరకు చెల్లించినట్టు తెలుస్తోంది. అయితే జీవీఎంసీ ఎందుకు అనుమతులు ఇచ్చింది, దరఖాస్తు చేసింది ఎవరు, దీని వెనకున్నది ఎవరనేది విచారణలో తెలియాల్సి ఉంది.ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టి దిబ్బల్లో తవ్వకాలు జరుగుతున్నాయని భీమిలి తహసీల్దార్ గుర్తించారు. దీంతో ఆయన మంగళవారం తవ్వకాలు జరుపుతున్న ప్రదేశాన్ని పరిశీలించి, పనులు ఆపాల్సిందిగా చెప్పారు. అనుమతులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తహసీల్దార్ చెప్పారు. వారసత్వ సంపద ప్రదేశం కాబట్టి ఢిల్లీ స్థాయిలో అనుమతులు కావాల్సి ఉంటుందన్నారు. అయితే ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గత మూడు నెలలుగా పనులు జరుగుతుంటే అధికారులు పట్టించుకోలేదంటే అనుమానాలు కలుగుతున్నాయని పర్యావరణ వేత్తలు అంటున్నారు. ఎర్రమట్టి దిబ్బలను భారీ యంత్రాలతో తవ్వి లారీల్లో మట్టిని తరలించుకుపోతున్నా గనుల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.

## ఆగస్టు నుంచి రేషన్ లో కందిపప్పు, చక్కెర

అమరావతిరేషన్ కార్డుదారులకు ఉచిత బియ్యంతోపాటు ఆగస్టు నుంచి సబ్సిడీపై చక్కెర, కందిపప్పును కూడా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాయితీపై రూ.67కే కిలో కందిపప్పు లభించనుంది. అలాగే అరకిలో చొప్పున చక్కెరను కూడా పంపిణీ చేయనున్నారు. దీంతో ఆగస్టు నుంచి అక్టోబరు వరకు సరిపోయేలా కందిపప్పు, పంచదార,గోధుమపిండి సరఫరా కోసం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కాంట్రాక్టర్ల నుంచి ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది.

## కాకిలో ఉన్న ఐకమత్యం.... మాములుగా లేదుగా

కాకినాడ, జూలై 18, అంబేద్కర్ కోనసీమ జిల్లా తాటిపాక డైలీ మార్కెట్లో ఒక కాకి అరిచి విసిగిస్తుంది. చివరు ఏదోలా దాన్ని పట్టుకున్న చికెన్ షాప్ యజమాని తాడుతో కట్టేశాడు. కట్టేయడంతో కాకి మరింతగా అరవడం మొదలు పెట్టింది. అంతే వందల కాకులు వచ్చి వాలిపోయాయి. అరవడం మొదలెట్టాయి. కాకులు ఎవర్నీ ఏం చేయలేదు. కాలు కింద పెట్టలేదు. కట్టేసిన కాకిని వదిలి పెట్టే వరకు ఆ ప్రాంతంలో ఎగురుతూ గోల గోల చేశాయి. వాటి గోల స్థానిక ప్రజలు వాటి గోలను భరించలేకపోయారు. చివరకు కాకులు అనుకున్నది సాధించాయి. ఆ గోలతో చేసేదేమి లేక కట్టేసిన కాకిని చికెన్ సెంటర్ యజమాని వదిలేశాడు. అంతే ఆ కాకితో కలిసి మిగిలిన కాకులు ఎగిరిపోయాయి. పల్నాడు జిల్లా వినుకొండలో దారుణం జరిగింది. ఓ వ్యక్తిని అతి కిరాతకంగా మరో వ్యక్తి నరుకుతూ కనిపించాడు. అది కూడ అందరూ చూస్తుండగానే ఇద్దరూ గొడవ పడ్డారు. రాజకీయ గొడవలో, వ్యక్తిగత కక్ష ఏదైనా కానివ్వండి.. నడిరోడ్డుపై ఒక వ్యక్తిని మరో వ్యక్తి నరుకుతుండగా అటూ ఇటూ జనం తిరుగుతూనే ఉన్నారు. కానీ పట్టించుకున్న వారే లేరు. వినుకొండ వైఎస్ఆర్సీపీ నేత రషీద్‌పై ప్రత్యర్థి జిలానీ హేయంగా దాడి చేశాడు. అందరూ చూస్తుండగానే కత్తితో విచక్షణా రహితంగా నరికి చంపేశాడు. కత్తి చేసిన దాడిలో మొదట చేతులు తెగిపోయి బాధితుడు ఆర్తనాదాలు చేశాడు. వదిలేయాలని ప్రాధేయపడ్డాడు. అసలు తనకేమీ పట్టనట్టు జిలానీ తన చేతిలో ఉన్న కత్తితో నరుకుతూనే ఉన్నాడు. చుట్టపక్కల వారంతా ఆ దుర్ఘటనను చూస్తున్నారు. కానీ ధైర్యం చేసి జిలానీని అడ్డుకునే ప్రయత్నం మాత్రం చేయలేదు. చేతులు కాల్లు మెడ భాగంలో కత్తిగాట్లుతో తీవ్ర రక్త స్రావంలో కుప్పకూలిపోయాడు రషీద్. అతను పడిపోయాడని ధ్రువీకరించుకున్న జిలానీ ఆ తర్వాత గానీ అక్కడి నుంచి వెళ్లలేదు. జిలానీ అలా వెళ్లిన వెంటనే స్థానికులు పరుగెత్తుకొని వెళ్లి రక్తస్రావంలో పడి ఉన్న రషీద్‌ను తట్టిలేపారు. అప్పటికే అతను తుదిశ్వాస విడిచిపెట్టేశాడు. ఆ తర్వాతే పోలీసులు కూడా వచ్చారు. కేసు దర్యాప్తు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ ఎవరు ఎలాంటి వారైనప్పటికీ చంపుకొని కొట్టుకునే హక్కు ఎవరికీ లేదు. ఓ చోట కాకిని కట్టేసినందుకే వందల కాకులు వచ్చి శాంతియుత మార్గంలో ధర్నా చేశాయి. తన తోటి కాకిని విడిపించుకునే వరకు అక్కడి నుంచి కదలకుండా ఉండిపోయాయి. మరో చోట తోటి మనిషిని నరుకుతుంటే వీడియో తీస్తున్న జనం ఏదోలా రక్షించాలనే ప్రయత్నం చేయలేదు. నోటితో వద్దు వద్దూ అనే మాట తప్ప వేరే ప్రయత్నం జరిగినట్టు కనిపించలేదు. వేడుక చూస్తున్నట్టు అక్కడి నుంచి చూసుకుంటూ ముందుకు సాగిన వాళ్లు కొందరైతే... ఏం జరుగుతుందో అని అక్కడే ఉండి ఎంజాయ్ చేసిన వాళ్లు మరికొందరు. ఇంత విజ్ఞానం సంపాదించి మానవుడు కనీసం కాకి పాటి సాయం చేయలేకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ మనుషులను కించపరిచే ఉద్దేశం లేదు. అయినా సెల్‌ఫోన్ చేతికి వచ్చిన తర్వాత ఇలాంటి ఘటనలు పెరిగిపోతున్నాయి. పక్కవాడు ఎలా పోతున్నా వీడియో తీస్తూనో రీల్స్ చేస్తూనో కాలం వెళ్లదీస్తున్నారు. ఇది మానవత్వానికి మాయని మచ్చలా మారుతున్నాయి.

## కిడ్నీస్... ఫర్ సేల్....

గుంటూరు, జూలై 18, గుంటూరు కిడ్నీ రాకెట్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కిడ్నీలా.. ఇడ్లీలా? 30 రూపాయలకు ప్లేట్ ఇడ్లీ అన్నంత ఈజీగా 30లక్షలకు ఓ కిడ్నీ అంటూ దందా చేస్తున్నారు కేటుగాళ్లు. సామాన్యుల కష్టాలను క్యాష్ చేసుకుంటున్నారు. బాధితులను నిందితులుగా చేస్తోన్న నయవంచన ఇప్పుడు మరో లెవల్. ఏపీలో సంచలనం రేపిన కిడ్నీ రాకెట్ కేసుతో సంబంధం ఉన్న నిందితులను అరెస్ట్ చేశారు పోలీసులు. మిగతా వారి కూడా వీలైనంత త్వరగా పట్టుకుంటామని చెప్పారు పోలీస్ అధికారులుగుంటూరు జిల్లాలో కలకలం రేపిన కిడ్నీ రాకెట్ కేసులో కీలక పురోగతి సాధించారు పోలీసులు. బాధితుల ఫిర్యాదు మేరకు కిడ్నీ మార్పిడి రాకెట్‌పై గుంటూరు పోలీసులు విస్తృతంగా విచారణ చేపట్టారు. ఐపీసీ సెక్షన్‌లు 370, 470, 465, 466, 468, 471, 120(బి)తోపాటు మానవ అవయవాల మార్పిడి చట్టంలోని సెక్షన్ 18, 19, 20 కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1, ఏ3 ముద్దాయిలను అరెస్ట్ చేశారు పోలీసులు. నిందితులు బాషా, సుబ్రమణ్యంలను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కి తరలించారు పోలీసులు. మరో ముగ్గురి కోసం గాలిస్తు?న్నట్లు పోలీసులు చెప్పారు. మరోవైపు ఈ రాకెట్‌ను సీరియస్‌గా తీసుకున్న హోంమంత్రి వి అనిత గుంటూరు ఎస్పీ, విజయవాడ పోలీసు కమిషనర్‌తో పాటు గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి సమగ్ర విచారణ జరిపి అందులో ప్రమేయం ఉన్న వారందరినీ పట్టు కోవాలని ఆదేశం చారు. నిందితులు ఇద్దరిని అరెస్టు చేసిన గుంటూరు నగరంపాలెం పోలీసు లు.. విచారణ అనంతరం న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. ఆర్థిక ఇబ్బందులతో మధుబాబు అనే వ్యక్తి కిడ్నీ అమ్ముకున్నాడు. అయితే, డాక్టర్లు, మధ్యవర్తి, కిడ్నీ గ్రహిత తనను దారుణంగా మోసం చేశారని.. రూ. 30 లక్షలు ఇస్తామని చెప్పి లక్ష కూడా ఇవ్వలేదని బాధితుడు మధుబాబు పోలీసులను ఆశ్రయించాడు. ఎడమ వైపు కిడ్నీ తీసుకుంటామని చెప్పి కుడి వైపు కిడ్నీ తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి క్షీణించిందని తనకు న్యాయం కావాలని అధికారులను ఆశ్రయించారు. ఈ ఘటనపై అటు ప్రభుత్వం సైతం సీరియస్ అయింది. నిందితుల ను కఠినంగా శిక్షించాలని ఆదేశించింది. రంగంలోకి దిగిన పోలీసులు.. స్పెషల్ టీమ్స్‌తో విచారణను వేగవంతం చేశారు. మరో ముగ్గురిని కూడా త్వరలోనే పట్టుకుంటామని, దీని వెనుక ఎవరెవరూ ఉన్నారో తేలుస్తామని చెప్పారు డీఎస్పీ మహేష్.



# పార్టీ నిర్మాణంపై జనసేన దృష్టి

విజయవాడ, జూలై 18 పది రోజుల పాటు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించనున్నారు. జులై 18 నుంచి 28 వరకు నాల్గవ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. కొత్త సభ్యత్వ నమోదుతో పాటు, సభ్యత్వ రెన్యుల్ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపింది. జనసేన క్రియాశీలక సభ్యులకు పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత ఇస్తామని తెలిపింది. ప్రతి ఒక్కరికి 5 లక్షల ప్రమాద జీవిత బీమా, 50 వేల వరకు ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తామని జనసేన పేర్కొంది.ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది వాలంటీర్లతో నమోదు ప్రక్రియ చేపడుతున్నట్లు జనసేన ప్రకటించింది. వెయ్యి మంది క్రియాశీలక సభ్యులతో మొదలైన పార్టీ ప్రస్థానం నేడు 6.47 లక్షల మంది క్రియాశీల సభ్యులతో కొనసాగుతోందని తెలిపింది. ఈ నెల 18 నుంచి ప్రారంభం అయ్యే క్రియా శీలక సభ్యత్వ నమోదులో 9 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలనేది లక్ష్యం అని జనసేన ప్రకటించింది. దీనికి అనుగుణంగా పార్టీ నాయకులు, నియోజకవర్గ నేతలు ప్రణాళికబద్ధంగా పనిచేయాలని పార్టీ సూచించింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సూచనల మేరకు ఈ ఏడాది ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది పార్టీ వాలంటీర్లకు లాగిన్ ఐడీ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపింది. పార్టీ సభ్యత్వం ప్రతి గ్రామం, ప్రతి వార్డులో నిర్వహించాలని శ్రేణులుక సూచించింది.

# విశాఖలో బరితెగిస్తున్న మందుబాబులు

విశాఖపట్నం,మొన్న కానిస్టేబుల్ అప్పారావు ఘటన మరవకముందే తాజాగా మరో ఘటన జరిగింది. ట్రాఫిక్ పోలీసులు పై టీడీపీ అధికార పార్టీ నేతలు వీరంగం సృష్టించారు. నేను మంత్రి అచ్చనీ నాయుడు తాలూకా అంటూ హల్చల్ చేసాసడో నేత. అర్ధరాత్రి మద్యం మత్తులో పోలీసుల పై మందుబాబులు వీరంగం చేసారు. మద్దిలపాలెం నడిరోడ్డుపై పోలీసులపై నానా దుర్భాషలు ఆడారు. ట్రాఫిక్ పోలీసులతో అధికార పార్టీ నేతల వాగ్వాదం జరిగింది.కేంద్ర,రాష్ట్ర మంత్రుల పేరుతో పోలీసులను బెదిరించారు. మద్దిలపాలెం సిగ్నేల్ జంక్షన్ వద్ద హైడ్రామా నడిచింది. తాగి కారు నడిపిన సదరు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదయింది.ఎస్సై, సీఐ, సీపీలను వీఆర్ కు పంపిస్తామని నేతలు వార్నింగ్ ఇచ్చారు.

# తప్పించుకున్న రిమాండ్ ఖైదీ

ఒంగోలు, రిమాండ్ లో వున్న వ్యక్తి పోలీసులనుంచి తప్పించుకున్నడు. మార్కాపురం వద్ద రైలు నుంచి దిగి పారిపోయాడు. రిమాండ్ ఖైదీ నరేష్ను పోలీసులు విశాఖ నుంచి అనంతపురం తీసుకొస్తున్న సమయంలో పోలీసుల కళ్లుగప్పి పరారైయాడు. నరేష్ గుత్తి మండలం పి.కొత్తపల్లికి చెందిన వాడు. గంజాయి రవాణా కేసులో పట్టుబడ్డాడు. తప్పించుకున్న రిమాండ్ ఖైదీ నరేష్ కోసం పోలీసులు గాలిస్తున్నారు

## 1857 సిపాయిల తిరుగుబాటులో ఆంగ్లేయులకు ఎదురు తిరిగిన మొదటి సిపాయి మన మంగళ్ పాండే

### -నేడు ఆయన జయంతి

భారతదేశనికి స్వేచ్ఛ, స్వాతంత్రం కావాలని కలలుకన్న మహనీయుడు అతడు. అతడి పేరు వింటేనే బ్రిటిష్ వారి గుండెలో చలి జ్వరం పుట్టించిన భారతదేశ సింహస్వప్నం. బహుశా ఈ తరం యువకులకు మంగల్ పాండే గురించి అంతగా తెలువకపోవచ్చు కానీ దేశ మొదటి స్వతంత్ర్య సంగ్రామంలో బొబ్బిలి పులిల పోరాడిన ధీరుడు. మంగల్ పాండే 19 జులై 1827న ఉత్తరప్ర దేశ్‌లోని నగ్వ గ్రామంలో దివాకర్, అభైరని పాండే లకు జన్మించాడు. 1857- 58 మధ్య కాలంలో ఉత్త ర, మధ్య భారతదేశంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సిపాయిల తిరుగుబాటు జరిగింది. భారత చరిత్రకా రులు ఈ తిరుగుబాటును ప్రథమ స్వతంత్ర్య సంగ్రా మంగా భావిస్తారు. దశాబ్దాలుగా భారతీయ సిపాయి లకి బ్రిటిష్ అధికారులకీ మధ్యగల జాతీయ, సాంస్కృతిక, సామాజిక వైరుధ్యాలు తిరుగుబాట్లకి దారితీశాయి. బ్రిటిష్ వారికి భారత పాలకులైన మొగలులు, పీష్వాల పట్ల నిర్లక్ష్య వైఖరి లాంటి రాజకీ య కారణాల వల్ల భారతీయులు బ్రిటిష్ పాలనను వ్యతిరేకించారు. డౌహల్సి ప్రవేశపెట్టిన రాజ్యసంక్ర మణ సిద్ధాంతం లాంటివి ప్రజాగ్రహానికి కారణమయ్యాయి. ఈనేపథ్యంలో బ్రిటిష్ వారు సిపాయిలను ఇబ్బందులకు గురిచేశారు. దాని ఫలితంగా 1857 మార్చ్ నెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన సైనికుడు మంగల్ పాండే బ్రిటిష్ సార్జెంట్ మీద దాడిచేసి, అతని సహాయకుడిని గాయపరచాడు. దానికి సార్జెంట్.. మంగల్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి పాండేను బంధించాలని జమిందార్‌ను ఆజ్ఞాపించాడు. అతను కూడా జమిం దార్ ఆజ్ఞను తిరస్కరించాడం ద్వారా సిపాయిల తిరుగుబాటు మొదలైంది. బ్రిటిష్ వారిని భారత సిపాయిలు ఊచకోత కోశారు. దీంతో మంగల్ పాండేను, జమిందార్‌ను బ్రిటిష్ ప్రభుత్వం పట్టుకొని ఏప్రిల్ 7న ఉరితీసింది. పాండే స్ఫూర్తితో మధ్య భారతదేశంలో ఝాన్సీరాణి, నానాసాహెబ్ లాంటి ధీరులు కూడా స్వతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. పాండేకు గౌరవార్ధం అప్పటి ప్రభుత్వం 1984లో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది.

# విజయసాయిరెడ్డికి దొరకని సానుభూతి



విశాఖపట్టణం, జూలై 18, ఎన్నికల్లో ఓడిపోయిన వైఎస్ఆర్‌సీపీ ఇప్పటికీ తేరుకోలేదు. ఆ పార్టీలోని కీలక నేతలు ఒకరిపై ఒకరు అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని విజయసాయిరెడ్డి పరోక్షంగా బయట పెట్టారు. వైసీపీలో అత్యంత కీలకంగా వ్యవహరించిన విజయసాయిరెడ్డి తాజాగా ఓ మహిళకు పుట్టిన బిడ్డ విషయంలో వివాదంలో చిక్కుకున్నారు. ఈ వివాదం సృష్టించినది సొంత పార్టీ నేతలేనని ఆయన అంటున్నారు. అయితే ఆ విషయాలను విస్తృతంగా ప్రచారం చేసిన మీడియాపై ఆయన అసభ్యకరంగా తిట్లందుకున్నారు. అది కూడా వివాదాస్పదమయింది. ఇంత జరుగుతున్నా ఆయనకు సొంత పార్టీ నుంచి మద్దతు లభించడం లేదు. వైఎస్ఆర్‌సీపీ ఆస్థాన మీడియాలోనూ ఆయనకు మద్దతు లేదు. ఒకప్పుడు ఆయన చుట్టూ తిరిగిన నేతలు ఇప్పుడు ఆయనకు మద్దతుగా మాట్లాడేందుకు రావడం లేదు. పార్టీ హైకమాండ్ కు ఇష్టం లేనందునే ఎవరూ సపోర్టు చేయడం లేదని.. అందుకే ఆయన సొంత చానల్ పెట్టుకుంటానని ప్రకటించారని అంటున్నారు. విజయసాయిరెడ్డి ఒకప్పుడు పార్టీలో నెంబర్ టూగా ఉండేవారు. కానీ ఇటీవల ఆయన నెంబర్ ఎంతో ఎవరికీ తెలియడం లేదు. జగన్ నివాసంలో ఆయన కనిపించి చాలా కాలం అయింది. నెల్లూరు జిల్లాలో విజయం కోసం ఆయన సీరియస్ గా ప్రయత్నించలేదన్న సమాచారం పార్టీ హైకమాండ్ కు ఉండటంతో జగన్ అసంతృప్తిగా ఉన్నారన్న ప్రచారం జరిగింది. తర్వాత ఆయనను కేవలం రాజ్యసభ పక్ష నేతగా మాత్రమే ఖరారు చేశారు. పార్లమెంటరీ పార్టీ నేతగా వైవీ సుబ్బారెడ్డిని నియమించారు. ఆ తర్వాత కూడా పార్టీ కార్యక్రమాల్లో విజయసాయిరెడ్డి ప్రాధాన్యత తగ్గిపోతూ వస్తోంది. తాజాగా ఆయనపై ఓ వివాదం బయటకు వచ్చింది. ఆ అంశంపై ఆయన ప్రెస్ మీట్ పెట్టేందుకు విశాఖ వచ్చారు. ఆయనతో పాటు ఆ మీడియా సమావేశంలో పాల్గొనేందుకు ఒక్క విశాఖ నేత కూడా రాలేదు. ప్రకాశం జిల్లాకు చెందిన జూపూడి ప్రభాకర్ మాత్రమే వచ్చారు. ఆ తర్వాత కూడా ఆయనపై వస్తున్న విమర్శలకు.. ఆయనను సమర్థించేందుకు ఒక్కరూ ముందుకు రాలేదు. విజయసాయిరెడ్డి 70 ఏళ్లకు దగ్గర పడుతున్నారు. ఇలాంటి సమయంలో ఓ అధికారిణికి పుట్టిన బిడ్డకు ఆయనే తండ్రి అనే ఆరోపణలు వస్తున్నాయి. స్వయంగా ఆ ఆధికారిణి భర్తే ఆ ఆరోపణలు చేయడంతో మీడియా విపరీతమైన హైప్ ఇచ్చింది. గతంలో వైసీపీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని కొన్ని మీడియా చానళ్లపై కేసులు పెట్టారు. ఆ చానళ్లు విజయసాయిరెడ్డిపై వచ్చిన ఆరోపణలను ఎక్కువగా ప్రచారం చేశాయి. దీంతో ఆయన ఫ్రస్ట్రేషన్ కు గురయ్యారు. విశాఖలో మీడియా సమావేశం పెట్టి ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. మీడియాపై తిట్లందుకున్నారు. ఈ వ్యవహారంలో విజయసాయిరెడ్డి చాలా ఫ్రస్ట్రేషన్ కు గురయ్యారు. ఈ వయసులో తనపై వచ్చిన నిందల్ని అందరూ నమ్మేలా ప్రచారం చేస్తున్నారని ఆయన బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయనకు సొంత పార్టీ నుంచి మద్దతు లభించడం లేదు. విజయసాయిరెడ్డి మంచోడని ఆయనపై కుట్ర చేస్తున్నారని ఒక్కరంటే ఒక్క వైసీపీ నేత ఆయనకు మద్దతుగా రాలేదు. చివరికి వైసీపీ ఆస్థాన మీడియాలనూ ఆయన వాదనకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. దీంతో విజయసాయిరెడ్డిది వ్యక్తిగత వివాదమని పార్టీతో సంబంధం లేదన్న సంకేతాలను పంపాలని వైసీపీ నిర్ణయించుకుందని అర్థమవుతుంది. అసలు విజయసాయిరెడ్డి తనపై కుట్ర సొంత పార్టీలోని ముఖ్య నేతలే చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. వారి గురించి తాను బండారం బయట పెడతానంటున్నారు. అంటే.. విజయసాయిరెడ్డి టీడీపీపైన లేదా మీడియాపైనకాదు.. సొంత పార్టీ నేతలపైనే పోరాడుతున్నారని అనుకోవచ్చు. ఈ పోరాటంలో ఆయనకు జగన్ మద్దతు లభించడం లేదని అర్థమవుతుంది. ఆయన విజయసాయిరెడ్డికి అనుకూలంగా ఉంటే పార్టీ నేతలంతా మద్దతుగా ఉండేవారు. అలాగే వైసీపీ సానుకూలమీడియాలోనూ విజయసాయికి మద్దతు లేదంటే ఆయనను పార్టీ వద్దనుకున్నట్లే అనుకోవచ్చు. అందుకే విజయసాయిరెడ్డి సొంత మీడియా పెడతానని ప్రకటనలు చేశారని అంటున్నారు. 2019 ఎన్నికల సమయంలో విజయసాయిరెడ్డి వైసీపీకి పిల్లర్ లా వ్యవహరించారు. ఆయనే అన్ని వ్యవహారాలు చక్కబెట్టారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజున జగన్ తన విజయానందాన్ని విజయసాయిరెడ్డితోనే మొదటగా పంచుకున్నారు. తర్వాత ఆయన ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బాధ్యతలు తీసుకున్నారు. అక్కడ్నుంచి జగన్ తో గ్యాప్ పెరుగుతూ వచ్చిందని చెబుతారు. ఆయన నెంబర్ టూ పొజిషన్‌ను సజ్జల రామకృష్ణారెడ్డి పొందారని అంటారు. ఇప్పుడు విజయసాయిరెడ్డికి పార్టీలో నిలువ లేకుండా పోయింది. ఈ మధ్యలో ఏం జిరగిందో ఆ పార్టీ నేతలకే ఎక్కువగా తెలునని అంటున్నారు. విజయసాయిరెడ్డి బీజేపీలోచేరుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆయనకు ఇంకా నాలుగేళ్లకుపైగా రాజ్యసభ పదవీ కాలం ఉంది. సొంత పార్టీలో దూరం పెడుతూండటంతో ఆయనకు ఏం చేయాలో అర్థం కావడం లేదని చెబుతున్నారు. ఈ క్రమంలో ఆయన బీజేపీ హైకమాండ్ తో టచ్ లోకి వెళ్లారని చెబుతున్నారు. మొత్తంగా విజయసాయిరెడ్డి రాజకీయ జీవితం కీలక మలుపులు తిరగనుంది.

# ఖాళీగా కనిపిస్తే కబ్జా....!

**పచ్చని కొండలో గుడిసెలు..!**

**ఆక్రమణలను అడ్డుకున్న స్థానికులు**

**స్థానికులు.. స్థానికేతరుల మధ్య కర్రలు, రాళ్లతో దాడులు**

**ఆక్రమణల వెనుక ఉన్న నాయకుడెవ్వరు..?**

బద్వేలు ,అక్కడ ఎటుచూసినా, ఏ కొండ,గుట్ట, వాగు,వంక చూసిన నిత్యం ఏదో ఒక మూల భూ కబ్జాలు పెచ్చుమీరి పోతున్నాయి. కొండ లేదు,గుట్టలేదు, వంకైనా, వాగైనా, మోరీలైన, చెరువైనా, చివరకు మురికికాలువైన ఆక్రమణదారుల కబంధహస్తాల మధ్య బందీగా మారి పోతున్నాయి. రాత్రికి రాత్రే పచ్చని కొండలు సైతం తొలచి గుడిసెలు వేస్తున్నారు. అక్రమంగా గుడిసెలు వేస్తున్నా అధికారులలో చలనం రాక పోవడానికి ప్రధాన కారణం రెవెన్యూ అధికారుల లంచగొండి తనమే అని చెప్పవచ్చు. అదెక్కడో చూద్దామా.. కడప జిల్లా బద్వేలు కు వెళ్లాల్సిందే. బద్వేలు రెవెన్యూ డివిజన్ లో మరోసారి రెవెన్యూ అధికారుల బాగోతం బట్టబయలు అవుతోంది. గోపవరం మండల తహశీల్దారు కార్యాలయానికి కూతవేటు దూరంలోని నెల్లూరు జిల్లా ఉదయగిరి ప్రాంతాల నుండి వచ్చిన స్థానికేతరులు అక్రమం గా గుడిసెలు వేస్తున్నా రెవెన్యూ అధికారులు నోటి పెదాలు కదిలించిన పాపాన పోలేదు. పిపికుంట-శ్రీనివాసపురం దగ్గర సర్వే నెంబర్ 623,624 లలో అక్రమ గుడిసెలు వేశారు. ఇందులో కొసమెరుపు ఏమిటంటే రెవెన్యూ అధికారుల కంటమాత్రం పడలేదంటే ఆశ్చర్యం కలిగిస్తోంది.బద్వేలు, గోపవరం మండలాలకు సంబంధించిన స్థానికులు కాకుండా నెల్లూరు జిల్లాలో ఉదయగిరి ప్రాంతాల నుండి దాదాపు 300 మందికి పైగా ధైర్యంగా కొండ గట్టు పైన గుడిసెలు వేసే ధైర్యం వెనుక బద్వేలు ప్రాంతానికి చెందిన ఓ ప్రజా నాయకుడి అండదండలు పుష్క లంగా ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. కానీ ఆ ప్రజానాయకుడు ఎవరనేది అంతు బట్టడంలేదు.ఇంతకీ ఆ ప్రజానాయకుడు ఎవరు, ఏమి చేస్తుంటారు అనేది ప్రశ్నగా మారింది. స్థానికులు ఇద్దరు స్థానికేతరులు వందకు పైగా గుడిసెలు వేయడంలో స్థానికంగా గాండ్ల వీధికి చెందిన ఇద్దరు మాత్రమే నెల్లూరు జిల్లా ఉదయగిరి ప్రాంతాల నుండి వందల మందిని రప్పించి గుడిసెలు వేయించి, వారి ద్వారా భూమి కబ్జా చేయాలనే ఆలోచనతో చేయించినట్లు బహిరంగ చర్చ జరుగుతోంది. ఆ ఇద్దరు ఎవరు అనేది రెవెన్యూ అధికారులకే ఎరుక.రెవెన్యూ అధికారులకు చలనం లేదు..స్పందించిన స్థానికులుగోపవరం తహశీల్దార్ కార్యాలయం కు కూతవేటు దూరంలో 10 రోజుల నుండి వందల మంది తిరుణాలకు వచ్చినట్లు వచ్చి కొండ గుట్ట అంతా చెట్లు నరికి గత పది రోజులుగా అక్రమ గుడిసెలు వేస్తున్నా రెవెన్యూ శాఖ అధికారులకు కనిపించక పోవడంతో స్థానికులైన శ్రీనివాసపురం గ్రామస్తులు మూకుమ్మడిగా వెళ్లి అక్రమంగా గుడిసెలు వేస్తున్న వారి గుడిసెలు తగలబెట్టారు.గోపవరం మండలం పరిధిలోని 1623, 1624 సర్వే నెంబర్లలో అక్రమ గుడిసెల ను శ్రీనివాసపురం వాసులు కాల్చడంతో స్థానికులు, స్థానికేతరుల మధ్య మొదట మాటల యుద్ధం ఆతర్వాత కట్టెలు, రాళ్ళ తో యుద్ధవాతావరణం తలపించేలా కొట్టుకున్నారు. అందులో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిద్రలేచిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం శ్రీనివాసపురం వాసులకు అక్రమంగా గుడిసెలు వేసిన స్థానికేతరుల మధ్య ఘర్షణలు చెలరేగిన విషయం తెలుసు కున్న మన రెవెన్యూ, పోలీసు సార్లు ఆఘమేఘాల మీద అక్కడికి వచ్చి రెండు దెబ్బలు ఇరువర్గాలపై వేసి చెదరగొట్టి జేసిబి తెచ్చి గుడిసెలను కూలగొట్టారు.అనంతరం ఇరువర్గాల ను పోలీసు స్టేషన్ కు తరలించారు. అక్రమంగా గుడిసెలు వేయకముందే రెవెన్యూ, పోలీసు యంత్రాంగం చేసి ఉండి ఉంటే ఇంత ఘర్షణ లు జరిగేవి కాదుకదా అని ప్రజలు విమర్శనాస్త్రాలు సందిస్తున్నారు. ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి ఆక్రమణలపై దృష్టి సారించి ఘర్షణ లు చెలరేగకుండా చూస్తారా లేక మాది కాదులే అనే సూత్రంతో కార్యాలయాలకే పరిమితం అవుతారో వేచి చూడాల్సిందే.

# మరో ప్లాన్ లో బిజేపీ నేతలు

హైదరాబాద్, జూలై 18, (న్యూస్ పల్స్) తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ అతి పెద్ద టాపిక్. కాంగ్రెస్ పార్టీ ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ నేతలు ఆకర్షితులవుతున్నారు. మొత్తం రాజకీయం ఈ రెండు పార్టీల మధ్యే సాగుతోంది. కానీ మరో కీలకమైన పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీ ఈ ఆకర్ష్ రాజకీయాల్లోకి రావడం లేదు. మామూలుగా అయితే ఆపరేషన్ కమల్ ప్రారంభించి గ్రౌండ్ ను దున్నేయాల్సిన బీజేపీ సైలెంట్ గా ఉండిపోతోంది. పిలిచినా ఎవరూ రారని సైలెంట్ గా ఉంటున్నారా లేకపోతే కీలక నేతలకు కేంద్ర మంత్రి పదవులు రావడం. ఇతర నేతలకు రాష్ట్ర స్థాయిలో చేరికలకు ప్రయత్నించే బాధ్యతలు కూడా ఇవ్వకపోవడంతో ప్రయత్నించడం లేదా అన్నది సస్పెన్స్ గా మారింది. అయితే తెలంగాణ రాజకీయ పరిణామాల పట్ల పూర్తి స్పష్టతతో ఉన్న బీజేపీ కేంద్ర పార్టీ పెద్దలు.. ఎలాంటి దూకుడు అవసరం లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది. పార్టీలో చేరికలపై పెద్దగా దృష్టి పెట్టాల్సిన అవసరం లేదని సంకేతాలు ఇచ్చిందంటున్నారు. ఎందుకని ?భారత రాష్ట్ర సమితిలో ఇప్పుడు ఎవరు ఎప్పుడు పార్టీ వీడిపోతారోనన్న టెన్షన్ ఉంది. అలాగే కాంగ్రెస్ పార్టీలో ఎవరు ఎప్పుడు వచ్చి చేరిపోతానన్న టెన్షన్ ఉంది. అక్కడ వెళ్లిపోతారని బాధ అయితే ఇక్కడ చేరుతారన్న బాధ కూడా ఉంది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో మీటింగ్ పెట్టి పార్టీ నేతలకు భరోసా ఇస్తున్నారు. భవిష్యత్ మనదేనని చెబుతున్నారు. కానీ ఆ సమావేశాలకు వెళ్లిన వారు కూడా పార్టీ మారిపోవడానికి దారులు వెదుక్కుంటున్నారు. ఎమ్మెల్సీలు కూడా అదే చేస్తున్నారు. అయితే ఇక్కడ ట్విస్టేమిటంటే ఒక్కరంటే ఒక్క ఎమ్మెల్యే రానీ ఎమ్మెల్సీ కానీ బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న బీజేపీ వైపు చూడటం లేదు. అంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారు. కాంగ్రెస్ కు తెలంగాణలో పవర్ ఉండవచ్చు కానీ.. బీజేపీకి కేంద్రంలో పవర్ ఉంది. అయినా బీజేపీ వైపు చూడటం లేదు. ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు బీజేపీ కూడా ఆసక్తి చూపిస్తుంది. అందులో సందేహం ఉండదు. ఎమ్మెల్యేల చేరిక అంటే పార్టీకి బలమే. ఎమ్మెల్యేతో పాటు క్యాడర్ కూడా వస్తుంది. బీజేపీకి ఇప్పుడు ద్వితీయ శ్రేణి నేతల బలం అవసరం. కానీ అవకాశం దొరికినా ... మొత్తం ఎమ్మెల్యేలను కాంగ్రెస్ కు వదిలేస్తోంది కానీ.. తమ పార్టీలో చేర్చునేందుకు మాత్రం ప్రయత్నించడం లేదు. పార్టీలో చేరుతామని వస్తే బీజేపీ ఎవరినైనా చేర్చుకుంటుందేమో కానీ.. కాంగ్రెస్ తరహాలో ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. చేరుతామని వచ్చే వారి విషయంలో మాత్రం ముందుకెళ్లాలని అనుకుంటున్నారు. కానీ రాజీనామాలు చేయాలని షరతు పెడతామని బండి సంజయ్ ప్రకటించారు మరో వైపు తెలంగాణ బీజేపీలో ఓ కీలక నేత కాంగ్రెస్ లోకి పోయేవారిని ఆపేందు . బీజేపీలోకి రావాలని లేకపోతే బీఆర్ఎస్ లోనే ఉండాలని హెచ్చరికలు చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది.

# తిరుపతి జిల్లాలో మరో మానవ మృగానికి 8 ఏండ్ల చిన్నారి బలి

తిరుపతి,తిరుపతి జిల్లా లో గంజాయి మత్తులో ఉన్న మానవ మృగానికి మరో చిన్నారి బలైంది.బిస్కెట్లు ఇస్తానని చెప్పి ఎనిమిదేండ్ల చిన్నారిని తీసుకెళ్లి ఆమెపై లైంగికదాడి చేసి, హతమా ర్చాడు. ఈ అమానవీయ ఘటన తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది.బిహార్ నుంచి వచ్చిన కొన్ని కుటుంబాలు మండలంలోని ఓ గ్రామ రైస్మిల్లులో పనిచేసే ఒక దంపతుల రెండో కుమార్తె (8)ను అదే మిల్లులో పనిచేస్తున్న బిహార్కు చెందిన దిలీప్(20) బిస్కెట్లు ఇప్పిస్తానని చెప్పి ఉదయం తీసుకెళ్లాడు.మధ్యాహ్నం మిల్లు నుంచి వచ్చిన తల్లిదండ్రులకు చిన్నారి కనిపించకపోయే సరికి ఆందోళనకు గురై చుట్టుపక్కల వెతికారు. సాయంత్రం 4 గంటల సమయంలో మిల్లు సమీపంలోని అటవీ ప్రాంతంలో మేకల కాపర్లు బాలిక మృతదేహాన్ని చూసి.. స్థానికులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు.వెంటనే డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, సీఐలు జగన్మోహన్ రావు, శ్రీనివాసులురెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాలిక నోటితోపాటు పలు శరీర భాగాల్లో గాయాలు గమనించారు.నిందితుడు లైంగికదాడికి పాల్పడి, అనంతరం హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.దిలీప్ అనే యువకుడు బాలికను తీసుకెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరా ఫుటేజీలో గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా.. బాలికకు బిస్కెట్లు కొనిచ్చేందుకు తీసుకెళ్లానని ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదని పోలీసులకు తెలిపినట్టు తెలిసింది. గంజాయి మత్తులో నింది తుడు బాలికపై లైంగికదాడి, హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

# ప్రజలపై భారం పడకుండా పనిచేస్తున్న ప్రభుత్వం


**అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించిన ఎమ్మెల్యే అఖిలప్రియ**

**అఖిలమ్మ తోనే ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం**

ఆళ్లగడ్డ:నిత్యవసర వస్తువుల ధరల స్థిరీకరణ లక్ష్యంగాప్రజలపై భారం పడకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోలేగుండ్ల నరసింహుడు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్టీ సెల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే శ్రీమతి భూమ అఖిలప్రియ తోనే సాధ్యమన్నారు. అభివృద్ధి సంక్షేమపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టి సారించారని తెలిపారు. పేద ప్రజలకు కందిపప్పు బియ్యం ధరలను తగ్గించి అమ్మాలనే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాలతో ఆళ్లగడ్డ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పౌర సరఫరాల శాఖ బియ్యం కందిబేళ్ల ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారన్నారు. కావున ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఉచిత ఇసుక విధానాన్ని తెచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకుంటూనే... ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్క హామీని టిడిపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు శ్రీమతిభూమా అఖిలప్రియ నాయకత్వంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. వికలాంగులకు వయోవృద్ధులకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ పెంచారని సంతోషం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 తారీకు నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల పథకాన్ని ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి కార్యకర్తలు కండ్రై శివకృష్ణ , రాము, జయరాముడు ,నాసారి కాశయ్య ,భనేటి సతీష్, పెనుబండి రమణమ్మ, కళింగిరి వివేక్ తదితరులు ఉన్నారు

# శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

తిరుమల ,తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన అక్టోబరు నెల కోటాను గురువారం కు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేసింది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జూలై 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు జూలై 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్లో టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లను జూలై 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు.జూలై 22న వర్చువల్ సేవల కోటా విడుదలవర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన అక్టోబరు నెల కోటాను జూలై 22న మధ్యాహ్నం



3 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది.జూలై 23న అంగప్రదక్షిణం టోకెన్లు?.అక్టోబరు నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూలై 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది.శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా?. శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన అక్టోబరు నెల ఆన్ లైన్ కోటాను జూలై 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది.వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా?వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా అక్టోబరు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను జూలై 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది.జూలై 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల అక్టోబరు నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను జూలై 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది.తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల? తిరుమల, తిరుపతిలలో అక్టోబరు నెల గదుల కోటాను జూలై 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు.జూలై 27న శ్రీవారి సేవ కోటా విడుదలజూలై 27న తిరుమల ? తిరుపతి శ్రీవారి సేవ కోటా ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు, పరకామణి సేవ మధ్యాహ్నం 1 గంటకు ఆన్లైన్లో విడుదల చేయనున్నారు. అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ... అక్టోబర్ 4 నుండి 10వ తేదీ వరకు సుప్రభాత సేవ మినహా, మిగిలిన అన్ని ఆర్జిత సేవలు రద్దు. అక్టోబర్ 11, 12వ తేదీల్లో సుప్రభాత సేవతో పాటు అన్ని ఆర్జిత సేవలు రద్దు.అక్టోబర్ 3 నుండి 13వ తేదీ వరకు అంగప్రదక్షిణ, వర్చువల్ సేవా దర్శనం టికెట్లు రద్దు చేయబడింది. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# జంప్ రోప్ క్రీడాకారునికి 50వేల ఆర్థిక సహాయం

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



శ్రీ ప్రస్థానం - నంద్యాల, జూలై 18:- జంప్ రోప్ క్రీడలో నంద్యాల జిల్లా నుండి అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన జంప్ రోప్ క్రీడాకారుడు రుషి నాగేష్ కు 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అందజేశారు.గురువారం కలెక్టరేట్ ఛాంబర్ లో అంతర్జాతీయ జంప్ రోప్ క్రీడాకారుడు రుషి నాగేష్ కు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును అందించే కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజు,రుషి నాగేష్ తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి. రాజకుమారి మాట్లాడుతూ భారతదేశం తరపున అండర్ 14 ఏజ్ కేటగిరీలో ఎంపికై ప్రపంచ ఛాంపియన్ షిప్ లో పాల్గొనేందుకు వెళ్తున్న జంప్ రోప్ క్రీడాకారుడు రుషి నాగేష్ ను అభినందిస్తూ తల్లిదండ్రులు, గురువు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. 2024 సంవత్సరం జూలై నెలలో జపాన్ దేశం కావసాకి నగరంలో జరిగే అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్ లో రుషి నాగేష్ పాల్గొంటున్న సందర్భంగా నంద్యాల జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ, కమ్యూనిటీ సోషల్ రెస్పాన్స్ సంయుక్తంగా 50వేల రూపాయల చెక్కులు జంప్ రోప్ క్రీడాకారునికి అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన గోపురం, ధ్వజస్తంభం

**నిర్మాణం కోసం భూమి పూజ.**

**ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు.**



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల కేంద్రంలోని పడమటి వీధిలో వెలసిన ప్రతాపరుద్ర ఆంజనేయస్వామి గర్భగుడి పై భాగంలో గోపురం మరియు నూతన ధ్వజస్తంభం నిర్మాణం కోసం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ, అర్చకుడు శివ స్వామి ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం ప్రతాపరుద్ర మహారాజు నిర్మించిన ఆంజనేయస్వామి గుడి పై భాగంలో గోపురము, ధ్వజస్తంభము లేకపోవడంతో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దల సహకారంతో దాదాపు రూ 5 లక్షల రూపాయల నిధులతో గోపురం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కొల్లం పుల్లయ్య, అల్లడి శేఖర్ యాదవ్, ఏరువ కృష్ణమూర్తి, అన్నదాత ఓబులయ్య, గుర్రప్ప, బాలు, గంతి శీను, మొల్కా ఇనుము అంగడి ప్రసాద్, దస్తగిరి, వంకదార శ్రీనివాసులు, పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దొర్నిపాడు,లో ఘనంగా మొహరం వేడుకలు



.దొర్నిపాడు,జూలై:18, శ్రీ ప్రస్థానం న్యూస్ :- దొ ర్నిపాడు మండల కేంద్రంలో మొహరం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి..గురు వారం మోహరం పండుగను పురస్కరించుకుని పీర్ల చావిడి యందు పీర్ల ఊరేగింపును ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.. పీర్ల ఊరేగింపును తిలకించేందుకు యువతీ యువకుల తో పాటు గ్రామ ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చారు .హిందూ, ముస్లిం,లు ఐక్యత కలిగి సోదర భావం తో కలిసి మెలసి కుల మతాలకు అతీతంగా ఆనవాయితీ ప్రకారం ప్రతి సంవత్సరం పీర్ల పండుగను జరుపుకుంటామన్నారు.పీర్ల పండుగ రోజున గుండం చుట్టూ ప్రదర్శనలు చేస్తూ వేశాదారణలతో డప్పు వాయిద్యాలు మధ్య డాన్స్ లు వేస్తూ పీర్లను ఊరేగిస్తారు.పీర్ల ఊరేగింపును తిలకించేందుకు గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో తరిలి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం మొక్కులు చెల్లించుకుంటారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు...

# వన్య ప్రాణులను వేటాడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు.



**నాటు తుపాకి మందు గుండు సామాగ్రి స్వాధీనం.**

**అరెస్ట్ అయిన వ్యక్తులతో ఫారెస్ట్ అధికారులు.**

నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం సెక్షన్ లో గల పావన నరసింహ స్వామి ఆలయ పరిసర ప్రాంతాలలో వన్యప్రాణులను వేటాడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నాటు తుపాకి మందు గుండు సామాగ్రిని ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం అహోబిలం సెక్షన్ డిప్యూటీ రేంజ్ అధికారి ముత్తుజావలి మాట్లాడుతూ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఆదేశాల అహోబిలం సెక్షన్ సిబ్బందితో కలిసి ఉదయం 6 గంటలకు దిగు అహోబిలం నుండి బయలుదేరి అహోబిలంలోని పావనరసింహస్వామి గుడి దగ్గరకు చేరుకొని అక్కడ వ న్య ప్రాణులను వేటాడడానికి సిద్ధంగా ఉన్న సవరం పిచ్చయ్య, సవరం వీరయ్య అనేఇద్దరూ వన్యప్రాణి వేటగాళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక నాటు తుపాకి మరియు మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి కోయిలకుంట్ల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ కు ఆదేశించారన్నారు. ఈ దాడుల్లో మొబైల్ పార్టీ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ఎస్ నాగేంద్ర నాయక్, బీట్ ఆఫీసర్లు జి విజయవర్ధన్ వి ఎస్ నాగ హుస్సేనయ్య పాల్గొన్నారు.

# సాదాసీదా గా మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం...

దొర్ని పాడు,జూలై:18, శ్రీ ప్రస్థానం న్యూస్:- ఎంపీపీ గోపవరం అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన దొర్ని పాడు మండల సర్వసభ్య సమావేశం గురు వారం సాదాసీదాగా జరిగింది. అయితే, పలువురు సభ్యులు సమావేశానికి గైర్హాజరు అవడంతో సభ ఖాళీ కుర్చీలతో వెలవెలబోయింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన సమీక్షలు చదివి వినిపించారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్,డ్రైనేజీ వ్యవస్థ, విద్యా, వైద్యం, వ్యవసాయం,సీ.సీ రోడ్లు వంటి పలు సమస్యల గూర్చి సభ్యులు



లేవనెత్తి తక్షణమే పరిష్కరించేలా చర్యలూ చేపట్టాలని కోరగా..ఎంపిపి జోక్యం చేసుకొని సభ్యులు లేవనెత్తిన ప్రతి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు కృషి చేస్తానని సభాము ఖంగా స్పష్టం చేశారు..ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కస్తామని హామీ ఇచ్చారు. పశు వైద్య అధికారి డాక్టర్ పుల్లయ్య,మాట్లాడుతూ రైతులు పశువుల పెంపకం కోసం గోకులం షెడ్లను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసుల బాటు కల్పించదన్నారు. ఈ అవకాశాన్ని లబ్ది దారులందరూ సద్వినీ యోగం చేసుకోవాలని సూచించారు.. వివరాల కోసం అందుబాటులో ఉన్నా రైతు సేవా కేంద్రాలయాల్లో గానీ పశు వైద్య అధికారి లను సంప్రదించిన యెడల గోకులం షెడ్ల నిర్మాణానికి సంబందించి పూర్తి సమాచారాన్ని అందిస్తామని ఆయన తెలియజేశారు..అనంతరం వెలుగు ఏ పీ ఎం.బాబు, మాట్లాడుతూ కేంద్ర



ప్రభుత్వం అమలచేస్తున్న పిఎంఎఫ్ఎమ్ఈ, పథకం ద్వారా 35 శాతం సబ్సిడీ తో 8 వ తరగతి చదివినా యువతకి రూ.5 లక్షలు 8 వ తరగతి కంటే ఎక్కువగా చదివినా ఔత్సాహిక యువతకు రూ.10 లక్షల వరకూ లోన్ పొందే అవకాశం ఉందన్నారు..అర్హత గల ఔత్సాహిక యువత ఏదేని సొంతగా బిజినెస్ చేద్దాం ఆని బావించే యువత ఈ పథకాన్ని వినియోగించు కోవచ్చునని అన్నారు.. కేంద్ర ప్రభుత్వం అందించే పి.ఎంఎఫ్ఎమ్ఈ ద్వార తక్కువ వడ్డీకే పెట్టుబడిని పొంది తమ కాళ్ళ పై తాము నిలబడవచ్చునన్నారు.. ఆయా గ్రామాల్లోని ఔ త్సాహిక యువత ఉత్సాహవంతులు అయ్యి ఉండి సొంతంగా ఏదేని బిజినెస్ నడుపు కుంటాం అని ముందుకి వచ్చే వారి పేర్లను తమ దృష్టికి తెచ్చిన యెడల పీ ఎం ఎఫ్ ఎం ఈ పథకం ద్వారా లోన్ పొందే విదంగా తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.మండలం సర్వతోముఖాభివృద్ధికి పార్టీలకు రాజకీయాలకతీతంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా, సమన్వయంతో పనిచేద్దామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీటిసి సభ్యులు శకుంతల రెడ్డి, ఎంపీడీఓ.శ్రీనివాసులు,ఎంపీటీసీలు శీలం పార్వతి,పి. లక్ష్మి దేవి, సర్పంచ్లు అభిలాష్ రెడ్డి, బి. బాల సుబ్బయ్య, మిద్దె బాలయ్య, బి.శివ రామి రెడ్డి, ఎం.దేవ మని,వివిధ శాఖల అధికారులు, మండల రెవిన్యూ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది,ఉపాధి హామీ పథకం సిబ్బంది, అంగన్ వాడీ సిబ్బంది,వెలుగు సిబ్బంది,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..

# వాహనాల తనిఖీలు...

**పాణ్యం సీఐ నల్లప్ప , గడివేముల ఎస్సై బీటీ వెంకటసుబ్బయ్య....**



శ్రీ ప్రస్థానం : పాణ్యం ఇన్చార్జి : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని స్థానిక పాణ్యం మరియు గడివేముల మండలాలలో ఉన్నటువంటి వాహనదారులందరూ వారి వాహనాలకు సరైన పత్రాలను వెహికల్స్ నందు ఉంచుకోవాల్సిందిగా పాణ్యం సీఐ నల్లప్ప , గడివేముల ఎస్ ఐ బి టి వెంకటసుబ్బయ్య తెలియజేశారు.....ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....... ఎస్.పీ గారి ఆదేశాల మేరకు పాణ్యం పట్టణంలో ని ఫోర్ రోడ్డు జంక్షన్ లో వాహనాలను తనిఖీ చేసి రికార్డ్స్ లేని వాహనాలకు జరిమానా విధించడం జరుగుతుందని అదేవిధంగా పాణ్యం పట్టణంలో ఉన్నటువంటి ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి వారికి సేఫ్టీ పైన,ట్రాఫిక్ రూల్స్,మరియు వాహనాలకు సంబంధించినటువంటి రికార్డ్స్, డ్రైవింగ్ లైసెన్స్ యూనిఫామ్ లపై అవగాహన కల్పించడం జరిగింది,ఎవరైనా అధిక లోడుతో ప్రయాణికులను చేరవేసినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది, పాణ్యం మరియు గడివేముల మండలాలలో ప్రజలందరూ కూడా వాహనాల తనిఖీల సమయంలో పోలీసు వారికి సహకరించి అధికారులు అడిగినటువంటి రికార్డులను చూపించి సహకరించే సహకరిస్తారని అదేవిధంగా ఎవరైనా వాదనకు దిగినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించడం జరిగింది.



# ఏపీలో ఆగని దారుణాలు

తిరుపతి, జూలై 18 నంద్యాలలోఎనిమిదేళ్ల బాలికపై ముగ్గురు మైనర్ల అత్యాచారం, విజయనగరం జిల్లాలో పసికందుపై వృద్ధుడి అత్యాచార ఘటనలు మరువక ముందే తిరుపతిలో మరో దారుణం వెలుగుచూసింది. ఎనిమిదేళ్ల చిన్నారికి బిస్కెట్లు ఆశ చూపిన మానవ మృగాడు అత్యాచారం చేసి చంపేశాడు. ఈ అమానుష ఘటన తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం నెలబల్లి గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ నుంచి వలస వచ్చిన కొన్ని కుటుంబాలు గ్రామంలోని ఓ రైస్ మిల్లులో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అందులో పని చేస్తోన్న భార్యాభర్తల రెండో కుమార్తె (8)ను అదే మిల్లులో పని చేస్తోన్న బీహార్‌కు చెందిన ఓ యువకుడు (20) బిస్కెట్లు ఇప్పిస్తానని ఆశ చూపి ఉదయం తీసుకెళ్లాడు.

**అటవీ ప్రాంతంలో మృతదేహం**

బుధవారం మధ్యాహ్నం మిల్లు నుంచి వచ్చిన చిన్నారి తల్లిదండ్రులు పాప కనిపించకపోయే సరికి ఆందోళనకు గురై స్థానికులతో కలిసి వెతుకులాట ప్రారంభించారు. సాయంత్రం 4 గంటల సమయంలో మిల్లుకు సమీపంలోని అటవీ ప్రాంతంలో మేకల కాపర్లు చిన్నారి మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చిన్నారి మృతదేహాన్ని పరిశీలించారు. బాలిక శరీరంపై గాయాలున్నట్లు గుర్తించారు. నిందితుడు అత్యాచారానికి పాల్పడి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

**గంజాయి మత్తులోనే..**

నిందితుడు చిన్నారిని తీసుకెళ్లడం సీసీ ఫుటేజీ ద్వారా పోలీసులు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా.. బాలికకు బిస్కెట్లు కొనేందుకు తీసుకెళ్లానని.. ఆ తర్వాత ఏం జరిగిందో తనకు తెలియదని వారికి చెప్పినట్లు తెలుస్తోంది. గంజాయి మత్తులోనే నిందితుడు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, నిందితుడు బాలిక తండ్రితో గంజాయి మత్తులో మంగళవారం రాత్రి గొడవపడ్డాడు. ఆ మరుసటి రోజే ఇలా జరగడంతో కావాలనే ఇలా చేశాడా.? అనే కోణంలోనూ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**ఇంటర్ విద్యార్థినిపై..**

మరోవైపు, ఇదే తిరుపతి జిల్లాలో ఇంటర్ విద్యార్థినిపై దారుణం జరిగింది. వినయ్ అనే రౌడీ షీటర్ విద్యార్థినిని కత్తితో బెదిరించి బలవంతంగా ఆటోలో ఎక్కించి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో అవమాన భారంతో కుంగిపోయిన బాధిత విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**విద్యార్థుల ఆత్మహత్యాయత్నం..**

అటు, అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం ముదివేడు గురుకుల పాఠశాలకు చెందిన ముగ్గురు 9వ తరగతి విద్యార్థులు ఆత్మహత్యకు యత్నించారు. మోతాదుకు మించి మందులు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వీరు అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని గమనించిన తోటి విద్యార్థులు సిబ్బంది విషయం చెప్పగా.. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వీరు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఆరా తీశారు.

## మరో మహిళతో అక్రమ సంబంధం

విశాఖపట్టణం, జూలై 18 విశాఖ సీతమ్మధారలో ఓ భార్య?. భర్తను చితకొట్టింది. మరొక మహిళతో కలిసి వేరొకచోట కాపురం పెట్టాడనే విషయం తెలిసి అక్కడికి వెళ్లింది. రెడ్‌హ్యాండెడ్‌గా ఇద్దరినీ పట్టుకుని కుటుంబసభ్యులతో కలిసి వారిపై దాడి చేసింది. కొంతకాలంగా వివేక్ దంపతుల మధ్య విభేదాలు ఉన్నాయి. దీంతో.. మరో మహిళతో కలిసి ఉంటున్నాడు వివేక్. తనకు విడాకులు ఇవ్వకుండా వేరే మహిళతో ఉండడం ఏంటని ప్రశ్నిస్తుంచిన ఆమె.. తన కోపాన్నంతా చేతల్లో చూపించింది. పాలకొండకు చెందిన వివేక్‌కి, బుచ్చయ్య పేటకు చెందిన హరితకు 2020లో పెళ్లయ్యింది.. మూడు నెలలకే ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి.. 2021 ఫిబ్రవరిలోనే భర్తపై హరిత కేసు పెట్టింది. ఆ తర్వాత విడాకుల పంచాయితీ మొదలైంది. అది తేలకుండా వివేక్ మరో మహిళతో కలిసి ఉంటున్నాడని తెలిసి హరిత వాళ్లపై దాడి చేసింది.

## రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై దాడి అత్యంత హేయం

**తీవ్రంగా ఖండించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి**

తిరుపతి,తెలుగుదేశం నేతల దాడిలో గాయపడిన వారిని పరామర్శించేందుకు పుంగనూరులోని మాజీ ఎంపీ రెడ్డెప్ప నివాసానికి వెళ్లిన మిదున్ రెడ్డిపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్యగా తిరుపతి ఎంపీ గురుమూర్తి అభివర్ణించారు. ఎంపీ మిదున్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య బద్దంగ ఎన్నికైన ఒక పార్లమెంటు సభ్యునికే రక్షణ కల్పించలేని ఈ ప్రభుత్వం సామాన్య కార్యకర్తలకి ఏవిధమైన రక్షణ కల్పిస్తుందన్నారు. ఒక ఎంపీపై రాళ్ల దాడి చేస్తుంటే రక్షణ కల్పించాల్సిన పోలీసులే చోద్యం చూస్తుంటే ఏవిధమైన ఆటవిక పాలన కొనసాగుతుందో అర్థం చేసుకోవాలన్నారు. గతంలో ఎన్నడూ లేనటువంటి సంస్కృతిని నేటి పాలనలో చూస్తున్నామని అధికారం శాశ్వతం కాదు అనేది గుర్తుంచుకొంటే బాగుంటుందని ఆయన అన్నారు. నేడు మీ వెనుక ఉండి దాడులకు ప్రోత్సహించే నాయకులూ నాడు ఎవరూ ఉండరు అనేది ఆలోచించించాలని అన్నారు.

## కాకినాడలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం

కాకినాడ,జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా గురువారం ఉదయం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద సభ్యత్వ నమోదును ప్రారంభించారు. వాయిస్: కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేనకు మంచి పట్టు ఉన్న నియోజకవర్గం .దీంతోనే పవన్ కళ్యాణ్ కంటే భారీ మెజార్టీతో నానాజీ ఇక్కడ నుంచి గెలిచారు. సభ్యత్వ నమోదులో కూడా నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుపుతామని ఎమ్మెల్యే నానాజీ వెల్లడించారు .పాత సభ్యత్వాలు రెన్యువల్ చేయించడంతోపాటు కొత్త సభ్యత్వాలు కూడా నమోదు చేయిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ సభ్యత్వం తీసుకోవడం ద్వారా జీవితానికి భద్రత ఏర్పడుతుందని వెల్లడించారు .పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు వెచ్చించి ఇలా సభ్యత్వం తీసుకున్న వారి కోసం ఇన్సూరెన్స్ చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757